నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ ఆదివారం 26-3-2023 RNI No.52865/93·Postal No.HQ/SD/258/2021-2023 సంపుటి :29 సంచిక: 172 పేజీలు:6 వెల: రూ.1/-

బీజేపీకి ఆర్థికం కంటే రాజకీయమే ప్రాధాన్యమైనది: కేటీఆర్

హైదరాబాద్ : మార్చ్ 25 (ఎక్స్ ప్రెస్ న్యూస్); ర్లమెంటరీ ప్యానెల్ నివేదికపై రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ స్పందించారు. వ్యాపారవేత్తలను ఆకర్షించడంలో దేశం విఫలమైందన్న ప్యానెల్ పేర్కొంది. చైనా నుంచి బయటకు వచ్చే వ్యాపారులను ఆకర్షించలేదని నివేదికలో పేర్కొనడం జరిగింది. బీజేపీకి ఆర్థికం కంటే రాజకీయమే ప్రాధాన్యమైందని కేటీఆర్ ధ్వజమెత్తారు. రాజకీయానికి ప్రాధాన్యమిస్తే ఫలితాలు ఇలాగే ఉంటాయి. టెలిప్రాంప్టర్స్‌ని ప్రసంగించడం సులువే. పటిష్ట ప్రయత్నాలు లేకపోతే ఫలితాలు రావడం కష్టం అని కేటీఆర్ పేర్కొన్నారు.

దేశంలో కొత్తగా 1590 కరోనా కేసులు..ఆరుగురు మృతి

న్యూఢిల్లీ మార్చ్ 25 (ఎక్స్ ప్రెస్ న్యూస్):: దేశంలో కరోనా కేసులు మరోసారి ఆందోళన కలిగిస్తున్నాయి. గత కొంతకాలంగా రోజువారీ కేసులు క్రమంగా పెరుగుతూ వస్తున్నాయి. ఈ క్రమంలో కొత్తగా 1590 మందికి పాజిటివ్ వచ్చింది. గత 146 రోజుల్లో ఒకే రోజు ఇంత పెద్దసంఖ్యలో కేసులు నమోదవడం ఇదే మొదటిసారి. తాజాగా నమోదైన కేసులతో దేశంలో మొత్తం కరోనా బాధితుల సంఖ్య 4,47,02,257కు చేరింది. కాగా, గత 24 గంటల్లో ఆరుగురు మరణించారు. దీంతో ఇప్పటివరకు 5,30,824 మంది కరోనాకు బలయ్యారు. కొత్తగా మృతిచెందినవారిలో మహారాష్ట్రలో ముగ్గురు ఉండగా, కర్ణాటక, రాజస్థాన్, ఉత్తరాఖండ్‌లో ఒక్కొక్కరు చొప్పున ఉన్నారు.ఇక శుక్రవారం ఉదయం నుంచి శనివారం వరకు 910 మంది కోలుకున్నారు. మొత్తంగా 4,41,62,832 మంది మహమ్మారినుంచి బయటపడ్డారు. మరో 8601 కేసులు యాక్టివ్‌గా ఉన్నాయి. కాగా, రోజువారీ పాజిటివిటీ రేటు 1.33 శాతంగా ఉండగా, 0.02 శాతం కేసులు యాక్టివ్‌గా ఉన్నాయి. 98.79 శాతం మంది కోలుకున్నారు. ఇప్పటివరకు దేశవ్యాప్తంగా 220.65 కరోనా వ్యాక్సిన్ డోసులను పంపిణీ చేశామని కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడించింది.

గ్రామాల్లో మళ్లీ పెత్తందారీ వ్యవస్థ పుంజుకుంది: మావోయిస్టులు

భద్రాద్రి మార్చ్ 25 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: జిల్లాలోని చర్ల శబరి ఏరియా కమిటీ కార్యదర్శి అరుణ పేరుతో లేఖ విడుదలైంది. గ్రామాల్లో మళ్లీ పెత్తందారీ వ్యవస్థ పుంజుకుందని మావోయిస్టులు లేఖ రాశారు. రైతులను సాగుకు దూరం చేస్తే చర్యలు తప్పవని లేఖ ద్వారా సూచించారు. ఎకరానికి రూ.లక్ష కౌలు తీసుకునే వలస వాదులారా ఖబడ్దార్.. అధిక కౌలు వసూలు చేస్తే శిక్ష తప్పదని లేఖద్వారా హెచ్చరిక జారీ చేశారు. ఈ లేఖతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

రాహుల్ గాంధీ లోక్‌సభ సభ్యత్వం రద్దును సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్

న్యూఢిల్లీ మార్చ్ 25 (ఎక్స్ ప్రెస్ న్యూస్):: నేరపూరిత పరువునష్టం కేసులో దోషిగా తేలడంతో.. కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీలోక్‌సభ సభ్యత్వం రద్దు అయిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇవాళ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ప్రజాప్రతినిధుల చట్టంలోని సెక్షన్8(3ను సవాల్ చేస్తూ కోర్టులో పిటిషన్ వేశారు. ఆటోమెటిక్‌గా ప్రజాప్రతినిధుల్ని అనర్హులుగా ప్రకటించే సెక్షన్ 8 విషయంలో దిశానిర్దేశం చేయాలని సుప్రీంను ఆ పిటిషన్‌లో కోరారు. ఆ సెక్షన్ అక్రమంగా, ఏకపక్షంగా ఉందని పిటిషన్‌లో ఆరోపించారు. ప్రజాప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్ 8(3) రాజ్యాంగ చెల్లుబాటును పిటీషనర్లు ప్రశ్నించారు.

మోదీ ఇంటిపేరుతో దూషించిన కేసులో సూరత్ కోర్టుఇటీవల రాహుల్ గాంధీకి రెండేళ్ల జైలు శిక్ష విధించిన విషయం తెలిసిందే. ఆ తీర్పులో ఆయన అప్పీల్ చేసుకునేందుకు నెల రోజుల వ్యవధిని కల్పించారు. కానీ తీర్పు వెలుబడిన 24 గంటల్లోపే.. రాహుల్ గాంధీ లోక్‌సభ సభ్యత్వాన్నిరద్దు చేస్తూ లోక్‌సభ సచివాలయం నోటిఫికేషన్ విడుదల చేసింది. రాహుల్‌పై వేసిన ఆ వేటును తెలంగాణ సీఎం కేసీఆర్‌తో పాటు మమతా బెనర్జీ, కేజ్రీవాల్, స్టాలిన్‌లు ఖండించారు.

పీహెచ్‌డీ స్కాలర్, సామాజిక కార్యకర్త ఆబా మురళీధరన్కోర్టు లో పిటిషన్ వేశారు. సెక్షన్ 8(3)ను న్యాయసమ్మతం లేకుండా రూపొందించారని, అది రాజ్యాంగ వ్యతిరేకమన్నారు. ఎంపీలు, ఎమ్మెల్యేల భావ స్వేచ్ఛను ఆ చట్టం హరిస్తోందన్నారు. నియోజకవర్గ ప్రజలు తమ ఓట్లతో నేతల్ని ఎన్నుకున్నారని, కానీ ఆ చట్టం వల్ల ఆ నేత తన విధుల్ని సక్రమంగా నిర్వర్తించలేకపోతున్నట్లు మురళీధరన్ తన పిటిషన్‌లో తెలిపారు.అడ్వకేట్ దీపక్ ప్రకాశ్) ద్వారా కోర్టులో ఆ పిటిషన్ దాఖలు చేయించారు. అడ్వకేట్ శ్రీరామ్ పరాకట్యూడా ఆ పిటిషన్‌లో కొన్ని అభ్యర్థనలు చేశారు. 1951 చట్టంలోని సెక్షన్ 8, 8ఏ, 9, 9ఏ, 10, 10ఏ, 11కు భిన్నంగా సెక్షన్ 8(3) ఉన్నట్లు పిటిషన్‌లో పేర్కొన్నారు.

హరిత హారం మొక్కలకు ప్రాజెక్టుల భూములు- సి.ఎస్. శాంతి కుమారి

-పలు అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్

హైదరాబాద్, మార్చి 25 : వచ్చే తెలంగాణాకు హరిత హారం కార్యక్రమంలో నీటిపారుదల శాఖ కు చెందిన అనువైన భూములు గుర్తించి వాటిలో పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఆదేశించారు. హరిత హారం, పల్లె ప్రగతి, కంటి వెలుగు, ఆరోగ్య మహిళ, వేసవిలో అగ్నిప్రమాదాల నివారణ, పదవతరగతి పరీక్షల నిర్వహణ, ఇళ్ల స్థలాల సేకరణ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో సి.ఎస్ నేడు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

మున్సిపల్,పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్, పంచా యతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, రవాణా, రోడ్లు, భవనాల శాఖ కార్యదర్శి శ్రీనివాస రాజు, ఎస్సీ అభివృద్ధి శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి ఎస్.ఏ.ఎం రిజ్వీ, గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి క్రిస్టినా చోంగ్తు, విద్యా శాఖ కార్యదర్శి వాకాటి కరుణ, ఎస్సీ అభివృద్ధి శాఖ కమిషనర్ యోగితా రాణా, అగ్నిమాపక శాఖ డీజీ వై.నాగిరెడ్డి, పీసీసీఎఫ్ డోబ్రియల్ తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా సి.ఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, రాష్ట్రంలోని అనువైన స్థలాల్లో హరిత హారం క్రింద పెద్ద ఎత్తున మొక్కలు నాటడం జరిగిందని, త్వరలోనే ప్రారంభం కానున్న 2023 -24 హరిత హారంలో ఆయా జిల్లాలోని నీటిపారుదల ప్రాజెక్టుల కింద ఉన్న స్థలాలను గుర్తించాలని తెలిపారు. బృహత్ ప్రకృతి వనాలకు అవసరమైతే అటవీ భూముల పై ప్రణాళిక తయారు చేయాలని, ఏప్రిల్ మాసాంతం వరకల్లా హరిత హారం

సుదర్శణక్రియ, ఆయుర్వేద చికిత్సలతో పొగాకు వ్యసనం నుండి విముక్తి

హైదరాబాద్ మార్చ్ 25 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);కుటుంబాలలో విషాదం నింపుతున్న మానవ ప్రాణనష్టంకు దారితీస్తున్న పొగాకు వ్యసనం నుండి మానవాళికి యోగాభ్యాసంలోని సుదర్శణక్రియ పలు ప్రకృతిసిద్ధ, ఆయుర్వేద చికిత్సలతో విముక్తి సాధ్యం అని తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు అన్నారు. దేశంలో ప్రతియేట 10కోట్ల మంది పొగాకు వ్యసనం బారినపడి మరణిస్తున్నటు ప్రపంచ ఆరోగ్య సంస్థకు(ఔనూ) చెందిన గ్లోబల్ అడల్ట్ టుబాకో సర్వే (ఉం??) ప్రకటించిందని ఆయన పేర్కొన్నారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ స్థాపకులు గురువు పండిట్ రవిశంకర్ సుదర్శణ క్రియ ద్వారా పొగాకు వాడకం, దాని బారి నుండి బయటపడడానికి అద్భుత మార్గాన్ని మన ముందుంచారని డా? వకుళాభరణం పేర్కొన్నారు. శనివారం నాడు "పొగాకు వాడకం ' అనారోగ్య సమస్యలు, సమాజంపై దుష్ప్రభావం" అనే అంశంపై గచ్చిభౌలి ఆర్ట్ ఆఫ్ లివింగ్, శ్రీ మాతా ఆరోగ్యదామం సంయుక్త నిర్వాహణలో ఒక సెమినార్‌ను నిర్వహించడం జరిగింది. ప్రజలలో చైతన్యం ప్రబోదించే దిశగా "క్విట్ టొబాకో" పేరిట రాష్ట్రంలోనే మొదటిసారిగా ఒక బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డా? వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, విశిష్ట అతిథిగా ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఫౌండేషన్ వెల్‌నెస్ ప్రోగ్రామ్స్ డిపార్ట్‌మెంట్ డైరక్టర్ ఎమ్.విక్రమ్(బెంగళూరు) పాల్గొన్నారు. సమన్వయకర్తగా రమేశ్ వ్యవహరించారు. ఈ సందర్భంగా సెమినార్‌లో డా? వకుళాభరణం కీలకోపాన్యాసం చేస్తూ..... దేశంలో ప్రతియేటా దాదాపు 13.5లక్షల మరణాలు పొగాకు వాడకంతో సంభవిస్తున్నాయని తెలిపారు. ఇది జాతికి తీరని నష్టం అని పేర్కొన్నారు. క్యాన్సర్, ఊపిరితిత్తుల వ్యాదులు, హృదయ సంబంధవ్యాధులు, పక్షవాతం వంటి అనేక దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలకు పొగాకు వ్యసనం వలననే మానవాళికి నష్టం జరుగుతుందన్నారు. కుటుంబాలు చిద్రమవుతున్నాయని, ఎంతోమంది ప్రజలు భవిష్యత్‌ను నాశనం చేసుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పొగాకు వాడకంకు బానిసలైనవారు తమ జీవితాలను పునరుద్ధరించుకోవడం వాళ్ళ చేతుల్లోనే ఉందన్నారు. అందుకు క్రమశిక్షణతో యోగాభ్యాసంలోని సుదర్శణక్రియ పలు ఆయుర్వేధ చికిత్సలతో నయం చేసుకోవడానికి వీలుందని అందుకు సంబంధించిన వారిని సంప్రదించి తమ ఆరోగ్యాలను కాపాడుకోవాలని ఆయన కోరారు. ఎలక్ట్రానిక్ సిగరెట్లద్వారా నికొటిన్ ఆవిరిని పీల్చడం మనదేశంలో నిషేధించబడినా, అనధికారమార్గాలలో వాటిని వాడేవారూ లేకపోలేదు. ఏతావాతా వాస్తవం ఏమిటంటే పొగాకు వాడకం అనేది అన్ని సామాజిక వర్గాలలో, చిన్నపిల్లలతో సహా అన్ని వయసులవారిలోనూ ప్రబలంగా ఉంది. దేశంలోని పిల్లలలో తొమ్మిదేళ్ళవయసునుండే పొగతాగడానికి అలవాటు పడుతున్నారని తెలిస్తేగ్గ్రాంతి కలుగుతుంది. మన దేశంలో ఆల్కహాల్ తర్వాత, అత్యధికంగా వ్యసనాలకు బానిసయ్యే పదార్థం పొగాకు. వ్యసనం అనేది దాని స్వభావం. కాబట్టి ఒకసారి అలవాటైనాక విడిచిపెట్టడం చాలా కష్టం. చాలామంది పొగాకు వాడేవారు దాన్ని మానివేయడానికి చాలాసార్లు ప్రయత్నిస్తూ ఉంటారని పరిశోధనల్లో తేలింది. వారిలో చాలామంది, చాలాసార్లు ప్రయత్నించి, చివరకు ప్రయత్నించడం మానేస్తూ ఉంటారు. పొగకుపై గల కోరికను నియంత్రించే సమర్థవంతమైన మార్గాలు లేకపోవడం కూడా దీనికి ఒక కారణం అని ఆయన పేర్కొన్నారు. సెమినార్‌లో పాల్గొన్న విశిష్ట అతిథి ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఫౌండేషన్ వెల్‌నెస్ ప్రోగ్రామ్స్ డిపార్ట్‌మెంట్ డైరక్టర్ ఎమ్.విక్రమ్(బెంగళూరు) మాట్లాడుతూ...ఈ క్రింది విధంగా పేర్కొన్నారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ ఆధ్వర్యంలో క్విట్ టొబాకో కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఇది తెలంగాణలో మొట్టమొదటి కార్యక్రమం కావటం గమనార్హం. అత్యంత అనుభవజ్ఞులైన ఆయుర్వేద వైద్యులు, నిపుణుల పర్యవేక్షణలో సాగే ఈ కార్యక్రమం సంప్రదాయ వైద్యపద్ధతులద్వారా బాధితులు పొగాకు అలవాటును విడిచిపెట్టడంలో సహాయపడుతుందన్నారు. పొగాకును వాడే మోతాదునుబట్టి కాన్సర్ వచ్చే అవకాశాలు ఉంటాయని మనకు తెలిసిన విషయమే అయినా, గుండె సంబంధిత సమస్యలకు పొగాకు వినియోగం కూడా ఒక ప్రధాన కారణమనేది మనకు అంతగా తెలియని నిజం అని అన్నారు. ముఖ్యంగా చిన్న వయస్సువారిలో ఉన్న పొగతాగే అలవాటు, వారిలో గుండె జబ్బులకు, అనేకసార్లు ఆకస్మిక మరణానికి దారితీస్తాయన్నారు. పొగాకు కొద్దిమొత్తంలో వినియోగించినా సరే దాని ప్రభావం గుండెపై ఉంటుందని గమనించాలి. పొగాకు మోతాదును బట్టి గుండెజబ్బులో మార్పులు రావు, ఈమాట ప్రత్యేకంగా ఎందుకు చెప్పాలంటే, కంప్యూటర్, సాఫ్ట్ వేర్ రంగాలవారు, బ్యాంకింగ్, ఫైనాన్స్, మార్కెటింగ్ విభాగాలలో పనిచేసేవారు రోజుకు ఒకట్రెండు సిగరెట్లు తాగితే ఫర్వాలేదనే భ్రమలో ఉంటున్నారు. వీరిలో అనేకులు పొగపీల్చకుండా, పాన్, గుట్కాల రూపంలో సైతం పొగాకును తీసుకుంటున్నారు. ఈ విధంగా పొగాకు వ్యసనం భారీన పడటం మానవ సమాజానికి అరిష్టం అన్నారు. యోగాభ్యాసం, సుదర్శణ క్రియల ద్వారా తమ జీవితాలను తామే కాపాడుకోవడం తమ చేతుల్లోనే ఉందన్నారు.

మెడ్‌టెక్ జోన్‌ను సందర్శించిన వెస్ట్రన్ ఆస్ట్రేలియా బృందం

హైదరాబాద్, మార్చి 25:గత కొద్ది రోజులుగా ఇండియాలో పర్యటిస్తోన్న వెస్ట్రన్ ఆస్ట్రేలియా ప్రభుత్వ బృందం ఆంధ్రప్రదేశ్‌లో మెడ్‌టెక్ జోన్‌ను శనివారం సందర్శించింది. జోన్‌లోని పలు సంస్థలను పరిశీలించిన ఈ బృందం పలు కంపెనీల ప్రతినిధిలు, స్టార్టప్‌లతో సమావేశమైంది.

మెడ్‌టెక్ జోన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్టెఫాన్ డాసన్ (ఎంఎల్‌సీ, మినిస్టర్ ఫర్ ఎమర్జెన్సీ సర్వీసెస్, ఇన్నోవేషన్ అండ్ డిజిటల్ ఎకనమీ, మెడికల్ రీసెర్చ్, వలెంటీరింగ్), ప్రొఫెసర్ పీటర్ క్లీంకెన్ ఏసీ (చీఫ్ సైంటిస్ట్? వెస్ట్రన్ ఆస్ట్రేలియా), నషిద్ చౌదరి (ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ట్రేడ్ కమిషనర్, వెస్ట్రన్ ఆస్ట్రేలియా ప్రభుత్వం, ఇండియా?గల్ఫ్ రీజియన్), డాక్టర్ జితేంద్ర శర్మ (మేనేజింగ్ డైరెక్టర్, ఆంధ్రప్రదేశ్ మెడ్‌టెక్ జోన్) పాల్గొన్నారు.

ఈ సదస్సులో స్టెఫాన్ డాసన్ మాట్లాడుతూ? వెస్ట్రన్ ఆస్ట్రేలియా మంత్రిగా పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. వైద్య పరిశోధనలు, ఆవిష్కరణలు మనం ఆరోగ్యంగా జీవించేందుకు తోడ్పడుతున్నాయన్న ఆయన పరిశోధనలు, ఆవిష్కరణలకు ఇది అత్యంత కీలకమైన సమయమన్నారు. అత్యధిక వృద్ధి సామర్థ్యం కలిగిన స్టార్టప్స్‌కు సైతం మద్దతు అందించేందుకు పెర్త్ ల్యాండింగ్‌ప్యాడ్ కార్యక్రమం కూడా ప్రారంభించామంటూ సాంకేతిక రంగంలోని కంపెనీలు వెస్ట్రన్ ఆస్ట్రేలియాలో పెట్టుబడులు పెట్టి తమ వ్యాపారాలను వృద్ధి చేసుకోవచ్చన్నారు. ఆంధ్రప్రదేశ్ మెడ్ టెక్ జోన్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ జితేంద్ర శర్మ మాట్లాడుతూ.. వెస్ట్రన్ ఆస్ట్రేలియా ప్రతినిధులు ఇక్కడకు రావడం ఆనందంగా ఉందన్నారు. వెస్ట్రన్ ఆస్ట్రేలియా, ఇండియాకు ఎన్నో సారూప్యతలున్నాయన్న ఆయన జీ20లో భాగంగా వెస్ట్రన్ ఆస్ట్రేలియాతో మెడ్‌టెక్ జోన్ ఓ జీ2జీ ఒప్పందాన్ని కేవలం వెస్ట్రన్ ఆస్ట్రేలియా కోసం వైద్య సాంకేతికతల అభివృద్ధి కోసం చేసుకునే దిశగా ఆలోచన చేయాల్సిందిగా సూచించారు.

ఐసిడిఎస్ ఆధ్వర్యంలో రక్తహీనతపై సిడిపిఓ అవగాహన సదస్సు

ఖమ్మం,మార్చి 25: (నేటినిజం ప్రతినిధి): మధిర ప్రాజెక్ట్ లోని మధిర సెక్టార్ టు సిరిపురంలో పోషణ్ పక్వాడ కార్యక్రమం భాగంగా ప్రభుత్వ పాఠశాలలోని కిషోర్ బాలికలకు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో రక్తహీనతపై సిడిపిఓ శారదశాంతి అవగాహన సదస్సును నిర్వహించారు. పాఠశాలలోని కిషోర్ బాలికలకు రక్తహీనత టెస్టులను సిరిపురం పీహెచ్ ద్వారా బాలికలకు నిర్వహించడం, సిడిపిఓ కిషోర్ బాలికలకు హిమోగ్లోబిన్ శాతం12నుండి14శాతం వరకు ఉండాలని తెలిపారు, హిమోగ్లోబిన్ శాతం పెరగటానికి తగు సూచనలు తెలియజేశారు. అదేవిధంగా ఏసిడిపిఓ వీరభద్రమ్మ మాట్లాడుతూ..పోషక విలువలతో కూడినటు వంటి చిరుధాన్యాలు ఉపయోగించటం వల్ల మనుషులు ఎంతో ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ నాగ సత్యవతి, మాటూరుపేట డాక్టర్ వెంకటేష్, స్కూల్ హెచ్ఎం సలీం, ఏఎన్ఎం, ఆశలు, అంగన్వాడీ టీచర్స్ పుష్ప, దేవమణి, స్వరూప, సుశీల, మమత, కృష్ణవేణి, రమణ, నర్మద, వెంకమ్మ తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ కాలేజీల పనులు వేగవంతం చేయాలి : మంత్రి హరీశ్‌రావు

హైదరాబాద్, మార్చి 25: రాష్ట్రంలో ఈ ఏడాది కొత్తగా ఏర్పాటు చేయబోతున్న తొమ్మిది మెడికల్ కాలేజీలకు సంబంధించిన పనులను వేగవంతం చేయాలని వైద్యారోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు అధికారులను ఆదేశించారు. మెడికల్ కాలేజీల నిర్మాణ పనులపై శనివారం ఎంసీహెచ్ఆర్‌డీలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తొమ్మిది మెడికల్ కాలేజీలు ప్రారంభించే లక్ష్యంలో భాగంగా ఇప్పటికే 67 మందికి ప్రమోషన్లు ఇచ్చినట్లు మంత్రి చెప్పారు. 210 మంది అసోసియేట్ ప్రొఫెసర్లకు వారం రోజుల్లో కౌన్సెలింగ్ ద్వారా పోస్టింగ్ ఇవ్వాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు.

1,442 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామక ప్రక్రియ చివరి దశకు చేరిందని, రెండు మూడు రోజుల్లో ప్రొవిజనల్ మెరిట్ లిస్ట్‌ను విడుదల చేసి, పది రోజుల్లో తుది నియామక పత్రాలు అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కౌన్సెలింగ్ నిర్వహించి తొమ్మిది మెడికల్ కాలేజీల్లో వీరిని నియమించాలన్నారు. కాలేజీల విషయంలో సమన్వయం కోసం మంత్రులు ప్రశాంత్ రెడ్డి, గంగుల కమలాకర్, అజయ్ కుమార్, పలు జిల్లా కలెక్టర్లతో మంత్రి మాట్లాడారు. తొమ్మిది కాలేజీల్లో వైద్య విద్యార్థులకు అవరమయ్యే హాస్టల్ వసతి సహా అన్ని కల్పించాలని అధికారులకు సూచించారు.

తరగతులు ప్రారంభమయ్యే నాటికి అవసరమైన ఫర్నీచర్, ఎక్విప్మెంట్ సిద్ధం చేయాలని ఆదేశించారు. సీఎం కేసీఆర్ గారి మార్గానిర్దేశనంలో గతేడాది 8 మెడికల్ కాలేజీలు ఒకేసారి ప్రారంభించి రికార్డు సృష్టించామని, ఇదే స్ఫూర్తితో ఈ ఏడాది కరీంనగర్, ఖమ్మం, కామారెడ్డి, వికారాబాద్, జనగాం, నిర్మల్, భూపాలపల్లి, సిరిసిల్ల, ఆసిఫాబాద్ జిల్లాల్లో ఎంబీబీఎస్ అకడమిక్ ఇయర్ ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. అన్ని కాలేజీలు నేషనల్ మెడికల్ కమిషన్ నుంచి అనుమతులు పొందేలా సిద్ధంగా ఉండాలన్నారు. ఎన్ఎంసీ నిబంధనలు సంతృప్తి చెందేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

ఎట్టి పరిస్థితుల్లోనూ లోపాలు లేకుండా చూడాలన్నారు. నేషనల్ మెడికల్ కమిషన్ బృందం పరిశీలనకు వస్తున్న నేపథ్యంలో పనులు వేగవంతం చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న బిల్లులు వెంటనే క్లియర్ చేయాలని ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు మంత్రి కోరారు. మెడికల్ కాలేజీల పనులు వేగవంతం చేసేందుకు ఈ నెల 28 న ఆయా తొమ్మిది జిల్లాల మంత్రులు, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లు, కాలేజీల ప్రిన్సిపాల్స్, ఇంజినీర్లుతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించబోతున్నట్లు తెలిపారు. వచ్చే వారం రోజుల్లో కొత్త మెడికల్ కాలేజీలు సందర్శించి, పనులు వేగిరం చేసేలా చర్యలు తీసుకోవాలని డీఎంఈ రమేశ్‌రెడ్డిని మంత్రి ఆదేశించారు.

వచ్చే జూలై ఆగస్టు నాటికి అకడమిక్ ఇయర్ ప్రారంభం అయితే కొత్తగా 9జిల్లాల్లో విద్య, వైద్యం ప్రజలకు మరింత చేరువవుతుందన్నారు. ఈ ఏడాది 9 మెడికల్ కాలేజీలు సాధిస్తే, రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీల సంఖ్య 26 కు చేరుతుందని, ఎంబీబీఎస్ సీట్ల సంఖ్య 3690కి పెరుగుతుందని చెప్పారు. రాష్ట్ర ఏర్పాటుకు ముందు 5 మెడికల్ కాలేజీలు ఉంటే, ఇప్పుడు 26కు చేరుతుండడం వైద్యం, విద్యను బలోపేతం చేయాలన్న సీఎం కేసీఆర్ పట్టుదలకు నిదర్శనం అన్నారు.

60 ఏళ్లలో 5 మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేస్తే, గడిచిన 8, 9 ఏళ్లలో 21 మెడికల్ కాలేజీలు రావడం గొప్ప విషయం అన్నారు. కేంద్ర ప్రభుత్వం 157 మెడికల్ కాలేజీలు మంజూరు చేస్తే తెలంగాణకు ఒక్కటి కూడా ఇవ్వలేదనీ, అయినప్పటికీ వెనుకాడకుండా సీఎం కేసీఆర్ ప్రజలకు వైద్యం, వైద్య విద్యను చేరువ చేసేందుకు జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయాలని నిర్ణయించారని వివరించారు. సమీక్ష సమావేశంలో హెల్త్ సెక్రెటరీ రిజ్వీ, డీఎంఈ రమేశ్ రెడ్డి, టీవీవీపీ కమిషనర్ అజయ్ కుమార్, నిమ్స్ డైరెక్టర్ బీరప్ప, టీఎస్ఎంఎస్ ఐడీసీ ఎండీ చంద్రశేఖర్ రెడ్డి, చీఫ్ ఇంజినీర్, ఇతర ఇంజినీర్లు, అధికారులు పాల్గొన్నారు.

అమెరికాలో టోర్నడోల బీభత్సం.. 23 మంది మృత్యువాత..

న్యూఢిల్లీ, మార్చి 25: అమెరికాలో మరోసారి టోర్నడోలు బీభత్సం సృష్టించాయి. మిస్సిస్సిపిలో భారీ గాలులు, ఉరుములు కురుసిన వానకు దాదాపు 23 మంది ప్రాణాలు కోల్పోయారు. డజన్ల సంఖ్యలో గాయపడ్డారు. టోర్నడోలతో భారీ నష్టం జరిగిందని, 160 కిలోమీటర్ల పరిధిలో ప్రభావం చూపిందని అత్యవసర నిర్వహణ సంస్థ తెలిపింది. వెస్ట్రన్ మిస్సిస్సిప్పిలోని సిల్వర్ సిటీని తుఫాను అనంతరం అధికారులు రెస్క్యూ బృందాలు సహాయక చర్యలు ప్రారంభించాయి.

విధ్వంసం తర్వాత నలుగురు వ్యక్తులు తప్పిపోయారని మిస్సిస్సిప్పి ఎమర్జెన్సీ మేనేజ్‌మెంట్ ఏజెన్సీ వరుస ట్వీట్లలో తెలిపింది. అయితే, ఇంత తీవ్రతతో సుడిగాలులు తానెన్నడూ చూడలేదని స్థానికులు తెలిపారు. సిల్వర్ సిటీలో దాదాపు 200 మంది నివాసం ఉంటున్నారు. పెనుగాలులు, వర్షం అనంతరం విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. దీంతో శుక్రవారం రాత్రంతా జనం కారుచీకట్లోనే కాలం గడిపారు. గాయపడ్డవారిని అంబులెన్స్‌ల ద్వారా ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. టోర్నడోల కారణంగా చాలా ఇండ్లు దెబ్బతిన్నాయి. వాహనాలు ధ్వంసమయ్యాయి.

చరిత్రలో నేటినిజం



నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం

అఖిల భారత పద్మశాలి సంఘం
अखिल भारत पद्मशाली संघम
AKHILA BHARATA PADMASHALI SANGHAM
శోభకృత్ ఉగాది పురస్కారములు - 2023
వేదిక : పద్మశాలి భవన్, నారాయణగూడ, హైద్రాబాద్ - 29 :- తేది : 26.03.2023, ఉ॥ 10.30 గం॥లకు, ఆదివారం
సభాధ్యక్షులు : శ్రీ కందగట్ల స్వామి పద్మశాలి, అధ్యక్షులు : అఖిల భారత పద్మశాలి సంఘం
ముఖ్య అతిథి : శ్రీ బైస దేవదాసు "నేటి నిజం" | నిర్వహణ : శ్రీ చిక్కా రామదాసు (సహస్ర పద్య కంఠీరవ)

మూర్ఛరోగాన్ని నివారించే ప్రయత్నాలు చేద్దాం..!

(26 మార్చి 'ప్రపంచ మూర్ఛ రోగ అవగాహన దినం' సందర్భంగా)

ప్రపంచవ్యాప్తంగా 26 మార్చి రోజున 'వరల్డ్ పర్పుల్ డే లేదా ప్రపంచ మూర్ఛరోగ అవగాహన దినం లేదా వరల్డ్ ఎపిలెప్సీ అవేర్‌నెస్ డే' ఆనవాయితీగా నిర్వహించుకుంటున్నాం. ఎపిలెప్సీ లేదా మూర్ఛ రోగం లేదా కాకిసోమాల వ్యాధి పట్ల సామాన్య ప్రజలకు అవగాహన కల్పించే వేదికగా 26 మార్చి 'వరల్డ్ పర్పుల్ (ఊదా రంగు) డే' నిర్వహించడం జరుగుతుంది. ఈ రోజున పౌర సమాజ, ప్రభుత్వ సంఘాలు/సంస్థలు ఊదా రంగు వస్త్రాలు లేదా బాడ్జీలు ధరించి తమ సంఘీభావాన్ని మూర్ఛ రోగ బాధితులకు తెలియజేస్తారు. ప్రపంచవ్యాప్తంగా 65 మిలియన్ల ఎపిలెప్సీ రోగులు ఉన్నారని, వీరిలో 80 శాతం అభివృద్ధి చెందుతున్న, మధ్య ఆదాయ దేశాల్లోనే ఉన్నారని తేలింది. ప్రతి 26 అమెరికన్లలో ఒకరికి తన జీవితకాలంలో ఎపిలెప్సీ వచ్చే అవకాశం ఉందని తేలింది. ఎపిలెప్సీ రుగ్మతగల స్త్రీ పురుషులు పూర్తి జీవితాన్ని అనుభవించే అవకాశాలే ఎక్కువ. కొన్ని కేసుల్లో అకాలమరణాలు కూడా చోటు చేసుకోవచ్చు.

ఎపిలెప్సీ రోగ లక్షణాలు:

మూర్ఛ రోగ లక్షణాలుగా అసాధారణ ప్రవర్తన, స్పృహ కోల్పోవడం, తాత్కాలిక గందరగోళం, నిశ్చేష్టంగా చూడడం, కాళ్ళు చేతులు నియంత్రణ కోల్పోయి కదలడం, భయపడడం, ఉద్రేక పడడం లాంటివి కలిగి ఉంటారు. అధిక జ్వరం, తలకు గాయాలు, రక్తంలో షుగర్ లెవల్స్ పడిపోవడం, ఆల్కహాల్ అలవాటును ఒకే సారి మానడం లాంటి సందర్భాలలో మూర్ఛలు బయట పడతాయి. సరైన చికిత్స అందుబాటులో లేని ఎపిలెప్సీ రుగ్మత చిన్న పిల్లలు, వృద్ధులలో అధికంగా కనిపిస్తుంది. మహిళల కన్న పురుషుల్లో దీని ప్రభావం ఎక్కువ.

మూర్ఛ రోగ కారణాలు:

కేంద్ర నాడీమండలంతో పాటు మెదడు సంబంధ రుగ్మతల్లో మూర్ఛ రోగం 4వ ముఖ్య వ్యాధిగా గుర్తించబడి అనాదిగా మిలియన్ల ప్రజలను పట్టి పీడిస్తున్నది. భారత్‌లో 10 మిలియన్ల మూర్ఛరోగులు ఉన్నారని అంచనా (జనాభాలో దాదాపు ఒక శాతం). మన దేశంలో పేదరికం, సాంప్రదాయ నమ్మకాలు, మూఢవిశ్వాసాలు, ఆరోగ్య కేంద్రాలు అందుబాటులో లేకపోవడం, సుశిక్షితులైన ఆరోగ్య సిబ్బంది కొరత, ఆంటీ-ఎపిలెప్సీ ఔషధాల పట్ల అవగాహన లోపించడం లాంటి కారణాలతో మూర్ఛ రోగుల సంఖ్య పెరుగుతోంది. ఎపిలెప్సీ అనబడే మెదడుకు సంబంధించిన రుగ్మత(మెదడుకు గాయం, బ్రేయిన్ ట్యూమర్స్, మెదడుకు సూక్ష్మ జీవులు సోకడం)గా భావిస్తారు.

వైద్య విధానం:

ఎపిలెప్సీ వ్యాధికి చికిత్సలుగా శస్త్రచికిత్స, మరిజ్వానా/కన్నాబిస్ ఆధారిత ఔషధాలను వినియోగించడం ద్వారా మంచి ఫలితాలను పొందడం జరుగుతోంది. కొన్ని సందర్భాలలో ఎపిలెప్సీకి చికిత్సలు అందుబాటులో లేవని కూడా గమనించాలి. మరిజ్వానా/కన్నాబిస్ మాదకద్రవ్య ఔషధాలను పిల్లలకు, పెద్దలకు వాడడం కూడా పలు విమర్శలకు దారి తీస్తున్నది.

నివారణ మార్గాలు:

ఎపిలెప్సీల్లో 25 శాతం నివారించదగినవే అని నమ్మాలి. తలకు గాయాలు కాకుండా చూసుకోవడం, గర్భంలోని శిశువుల సంరక్షణ, జ్వరం వచ్చినపుడు శరీర ఉష్ణోగ్రత పెరగకుండా చూడడం, బిపి/షుగర్/స్థూలకాయాలను నియంత్రించుకోవడం, పొగాకు/ఆల్కహాల్ వాడకం తగ్గించుకోవడం, మెదడుకు సూక్ష్మజీవులు సోకకుండా జాగ్రత్త పడడం లాంటి చర్యలతో ఎపిలెప్సీని నివారించవచ్చని తెలుసు కోవాలి.

మూర్ఛరోగం పట్ల కుటుంబ పెద్దలు, యువత సంపూర్ణ అవగాహన కలిగి, ఎలాంటి అపోహలకు తావు లేకుండా, రోగులకు ధైర్యాన్ని అందిస్తూ ఎపిలెప్సీ రుగ్మతల కట్టడికి కృషి చేయాలి. పేదరికం, అధిక జనాభా, నిరక్షరాస్యత లాంటి తీవ్ర సమస్యలు ఉన్న భారత్ లాంటి దేశాల్లో మూర్ఛరోగం బహుభారంగా నిలుస్తున్నది. ఇలాంటి ఎపిలెప్సీ రుగ్మత పట్ల ముప్పేట సమూహిక దాడి చేద్దాం, ఆరోగ్య భారత నిర్మాణ యజ్ఞంలో మనందరం భాగస్వామ్యం తీసుకుందాం.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

ఉత్తర్ ప్రదేశ్‌లోని వారాణసీలో వన్‌వరల్డ్ టిబి సమిట్‌ను ఉద్దేశించి ప్రసంగించిన ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, మార్చి 25:ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ రోజున వారాణసీ లోని రుద్రాక్ష్ కన్ వెన్షన్ సెంటర్ లో జరిగిన 'వన్ వరల్డ్ టిబి సమిట్' ను ఉద్దేశించి ప్రసంగించారు. ఇండియాస్ ఏన్యువల్ టిబి రిపోర్ట్ 2023 ను ఆయన ఆవిష్కరించారు; దీనితో పాటు టిబి-ముక్త్ పంచాయత్ వంటి పలు కార్యక్రమాల ను సైతం ఆయన ప్రారంభించారు. టిబి ముక్త్ పంచాయత్ అనేది టిబి ప్రివెంటివ్ ట్రీట్ మెంట్ (టిపిటి) యొక్క ఒక చిన్న నమూనా కార్యక్రమం. ఈ కార్యక్రమాన్ని అధికారికం గా దేశవ్యాప్తం గా అమలు పరచడం జరుగుతుంది. దీని తో పాటు టిబి కోసం ఉద్దేశించిన ఫ్యామిలి-సెంట్రిక్ కేర్ మాడల్ అనే కార్యక్రమాన్ని కూడా ప్రధాన మంత్రి ప్రారంభించారు. ప్రధాన మంత్రి నేషనల్ సెంటర్ ఫార్ డిజీజ్ కంట్రోల్ ఎండ్ హై కంటైన్ మెంట్ లబారటరి కి శంకుస్థాపన చేశారు. అలాగే, మెట్రోపాలిటన్ పబ్లిక్ హెల్త్ సర్ వేలన్స్ యూనిటు ను వారాణసీ లో కేటాయించిన ప్రదేశాన్ని కూడా ఆయన పరిచయం చేశారు. ఎంపిక చేసిన రాష్ట్రాల కు/కేంద్రపాలిత ప్రాంతాల కు మరియు జిల్లాల కు టిబి ని నిర్మూలించడం లో పురోగతి ని నమోదు చేసినందుకు గాను పురస్కారాల ను కూడా ప్రధాన మంత్రి ప్రదానం చేశారు. ఈ పురస్కారాల ను రాష్ట్రాలు / కేంద్రపాలిత ప్రాంతం స్థాయి లో కర్నాటక మరియు జమ్ము డ కశ్మీర్ లతో పాటు జిల్లా స్థాయి లో నీలగిరీస్, పుల్ వామా, ఇంకా అనంత్ నాగ్ లు అందుకొన్నాయి.

ఈ సందర్భం లో స్టాప్ టిబి యొక్క ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ లుసికా దితియు మాట్లాడుతూ, ఈ శిఖర సమ్మేళనం ప్రపంచం లో అత్యంత ప్రాచీన నగరాల లో ఒక నగరం అయినటువంటి వారాణసీ లో జరుగుతోంది. ఈ శిఖర సమ్మేళనం ప్రపంచం లో వేయి సంవత్సరాల నాటి నుండి ఉనికి లో ఉన్న ఒక వ్యాధి అయినటువంటి ట్యూబర్ క్యులోసిస్ లేదా టిబి (క్షయవ్యాధి) ని గురించి చర్చించడాని కి ఏర్పాటు చేసిందని వివరించారు. భారతదేశం లో టిబి వ్యాధిగ్రస్తుల సంఖ్య చాలా ఎక్కువ గా ఉంది. అయితే, ఇక్కడ ఎంతో చక్కటి ప్రణాళిక, మహత్వాకాంక్షలతో పాటు అనుకొన్న కార్యక్రమాల ను తిరుగులేని విధం గా ఆచరణ లోకి తీసుకు రావడం జరుగుతోందని ఆమె అన్నారు. జి-20 కి భారతదేశం అధ్యక్ష బాధ్యతల ను స్వీకరించడం ప్రపంచం లోని సంక్షేమ చర్యల లో ఒకటి అని చెప్పాలి అని కూడా ఆమె స్పష్టం చేశారు. ఈ శిఖర సమ్మేళనం కోసం ఎంపిక చేసిన ఇతివృత్తం అయిన - 'ఒకే ప్రపంచం, ఒకే ఆరోగ్యం' యొక్క ప్రాముఖ్యాన్ని గురించి ఆమె సభికుల కు వివరించారు. ప్రధాన మంత్రి నాయకత్వం లో టిబి ని 2025 వ సంవత్సరాని కల్లా ఆనవాలు లేకుండా చేయాలి అనే మార్గం లో భారతదేశం పయనిస్తోందని ఆమె అన్నారు. భారతదేశం వంటి దేశాల ప్రయాసల కారణం గా రోగ నిర్ధారణ సేవలను మరియు క్షయ సంబంధి చికిత్స లను అందుకొంటున్న ప్రజల సంఖ్య చరిత్ర లో మొట్టమొదటిసారి గా 3 మిలియన్ కు లోపే ఉంది అని ఆమె అన్నారు. టిబి కి ఎదురొడ్డి నిలచే ప్రక్రియ మరియు టిబి ఫ్రీ ఇండియా కార్యక్రమాల ను ఆమె ప్రశంసించారు. 2025 వ సంవత్సరం కల్లా టిబి ని భారతదేశం నిర్మూలించగలదన్న విశ్వాసాన్ని ఆమె వ్యక్తం చేశారు. న్యూ యార్క్ లో ఐక్య రాజ్య సమితి సాధారణ సభ లో సెప్టెంబర్ 22 వ తేదీ నాడు క్షయవ్యాధి అంశం పై ఐరాస ఉన్నత స్థాయి సమావేశం జరుగనుందని కూడా ఆమె వెల్లడించారు. ఆ సమావేశాని కి ప్రధాన మంత్రి విచ్చేయాలని ఆమె మనవి చేశారు.

క్షయవ్యాధి కి వ్యతిరేకం గా సాగుతున్న ఈ సమరం లో ముందు వరుస లో నిలబడి ప్రపంచం లోని ఇతర నాయకుల కు ప్రేరణ ను అందించాలని ప్రధాన మంత్రి కి ఆమె విజ్ఞప్తి చేశారు. సభికుల ను ఉద్దేశించి ప్రధాన మంత్రి మాట్లాడుతూ, 'వన్ వరల్డ్ టిబి సమిట్' వారాణసీ లో జరుగుతున్నందుకు సంతోషాన్ని వ్యక్తం చేశారు. పార్లమెంటు లో ఈ నగరాని కి తాను ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు ఆయన గుర్తు కు తీసుకు వచ్చారు. కాశీ నగరం ఒక చిరకాల ప్రవాహం వంటిది, ఈ నగరం వేల సంవత్సరాలు గా మానవ జాతి యొక్క కఠోర శ్రమ మరియు ప్రయాసల కు సాక్షి గా ఉందని ఆయన అన్నారు. "ఎటువంటి అవరోధం ఎదురైనప్పటికీ కూడాను,సబ్ కా ప్రయాస్ (అందరి ప్రయత్నాల)తో సరిక్రొత్త దారుల ను తెరవవచ్చని కాశీ ఎల్లవేళలా నిరూపిస్తూ వచ్చింది" అని ఆయన వ్యాఖ్యానించారు. క్షయ వంటి వ్యాధుల కు వ్యతిరేకం గా జరుగుతూ ఉన్న పోరాటం లో ప్రపంచ సంకల్పాల కు కాశీ నూతన శక్తి ని ప్రసాదించగలదన్న విశ్వాసాన్ని ఆయన వ్యక్తం చేశారు.

ఒక దేశం గా భారతదేశం యొక్క ఆదర్శాన్ని 'వసుధైవ కుటుంబకమ్' అనే భావన లో దర్శించవచ్చని ప్రధాన మంత్రి ప్రముఖం గా ప్రకటించారు. 'వసుధైవ కుటుంబకమ్' అంటే యావత్తు ప్రపంచం ఒక కుటుంబం అని భావం. ఈ ప్రాచీన సిద్ధాంతం ఈ నాటి పురోగామి ప్రపంచాని కి ఒక ఏకీకృత దృష్టికోణాన్ని, అలాగే ఏకీకృత పరిష్కార మార్గాల ను ప్రసాదిస్తోందని ప్రధాన మంత్రి అన్నారు. జి-20 అధ్యక్ష స్థానం లో ఉన్న భారతదేశం ఈ తరహా విశ్వాసాల పై ఆధారపడి "ఒకే కుటుంబం, ఒకే ప్రపంచం, ఒకే భవిష్యత్తు'' ఇతివృత్తాన్ని ఎంపిక చేసుకొందని ఆయన అన్నారు. "జి20 యొక్క ఇతివృత్తం పూర్తి ప్రపంచం తాలూకు ఉమ్మడి భవిష్యత్తు కు సంబంధించిన సంకల్పం గా ఉంది" అని ప్రధాన మంత్రి అన్నారు. 'ఒకే భూమి, ఒకే ఆరోగ్యం' దృష్టికోణం తో భారతదేశం ఈ ప్రపంచం లో ముందంజ వేస్తోందని ప్రధాన మంత్రి అన్నారు. వన్ వరల్డ్ టిబి సమిట్ ను నిర్వహించడం ద్వారా ప్రపంచ హితం తాలూకు సంకల్పాల ను భారతదేశం చేతల లో చూపిస్తోంది అని ఆయన నొక్కివెప్పారు.

2014 వ సంవత్సరం తరువాతి కాలం లో క్షయవ్యాధి కి ఎదురొడ్డి నిలవడం లో భారతదేశం చాటుతూ వచ్చిన నిబద్ధత మరియు దృఢనిశ్చయం మునుపు ఎన్నడు ఎరుగని రీతి లో ఉన్నాయని ప్రధాన మంత్రి అన్నారు. భారతదేశం చేస్తున్న కృషి ముఖ్యమైంది. ఎందుకంటే, ఇది క్షయవ్యాధి పై ప్రపంచవ్యాప్తం గా జరుగుతున్న యుద్ధాని కి ఒక క్రొత్త నమూనా గా ఉంది అని ప్రధాన మంత్రి అన్నారు. గడచిన 9 సంవత్సరాల లో క్షయవ్యాధి కి వ్యతిరేకం గా అనుసరిస్తూ వచ్చిన బహుముఖ వైఖరి ని గురించి ఆయన వివరించారు. ప్రజల భాగస్వామ్యం, పోషణ సంబంధి జ్ఞానాన్ని వివరించడం కోసం ప్రత్యేక ఉద్యమం, చికిత్సకై కొంగొత్త పద్ధతులు, సాంకేతిక విజ్ఞానాన్ని అధికంగా వినియోగించుకోవడం, వెల్ నెస్ పట్ల వ్యాధి నివారణ పట్ల శ్రద్ధ ను పెంచడం తో పాటు ఫిట్ ఇండియా, యోగ, ఖేలో ఇండియా వంటి ప్రచార ఉద్యమాల ద్వారా క్షయవ్యాధి నివారణ కు పాటుపడడాన్ని గురించి ఆయన ప్రస్తావించారు.

ప్రజల భాగస్వామ్యాన్ని గురించి ప్రధాన మంత్రి ప్రస్తావిస్తూ, 'ని-క్షయ్ మిత్ర్ ప్రచార ఉద్యమం' టిబి రోగుల కు సాయపడుతోందని పేర్కొన్నారు. దాదాపు గా 10 లక్షల మంది టిబి వ్యాధిగ్రస్తుల ను పౌరులు దత్తత తీసుకొన్నారు, పదేళ్లు- పన్నెండేళ్ల వయస్సు కలిగిన బాలలు సైతం ఈ విషయం లో ముందడుగు వేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో భాగం గా క్షయ రోగుల కు అందిస్తున్న ఆర్థిక సహాయం ఒక వేయి కోట్ల రూపాయల వరకు చేరుకొందని ఆయన వివరించారు. ఈ ఉద్యమం 'ప్రేరణ ను ఇచ్చేది' గా ఉందని ఆయన అభివర్ణించారు. ఈ కార్యక్రమం లో ప్రవాసీ భారతీయులు కూడా పాలుపంచుకొంటున్నందుకు ఆయన సంతోషాన్ని వ్యక్తం చేశారు.

క్షయ (టిబి) రోగులకు పౌష్టికాహారం అందించడం ప్రధాన సవాల్ గా పేర్కొంటూ, టిబి రోగులకు సహాయం చేయడంలో ని-క్షయ్ మిత్ర క్యాంపెయిన్ పాత్రను ప్రధాన మంత్రి ప్రముఖంగా వివరించారు. 2018లో ప్రభుత్వం టీబీ రోగుల కోసం ప్రత్యక్ష ప్రయోజనాల బదిలీ (డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ ఫర్) పథకాన్ని ప్రకటించిందని, ఫలితంగా వారి చికిత్స కోసం సుమారు రూ.2000 కోట్లు నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లోకి బదిలీ అయ్యాయని, దీని ద్వారా సుమారు 75 లక్షల మంది టీబీ రోగులు లబ్ధి పొందారని వివరించారు. "ని-క్షయ్ మిత్రలు ఇప్పుడు టిబి రోగులందరికీ ఒక కొత్త శక్తి వనరుగా మారారు " అని ప్రధాన మంత్రి అన్నారు. కాలం చెల్లిన పద్ధతులను ఆచరించడం ద్వారా కొత్త పరిష్కారాలను కనుగొనడం చాలా కష్టమని పేర్కొన్న ప్రధాన మంత్రి, టిబి రోగులు చికిత్స నుండి వైదొలగకుండా ప్రభుత్వం కొత్త వ్యూహాలతో పనిచేసిందని అన్నారు. టీబీ స్క్రీనింగ్, చికిత్స కోసం ఆయుష్మాన్ భారత్ పథకాన్ని ప్రారంభించడం, దేశంలో టెస్టింగ్ ల్యాబ్ ల సంఖ్యను పెంచడం, టీబీ రోగుల సంఖ్య ఎక్కువగా ఉన్న నగరాలను లక్ష్యంగా చేసుకుని ప్రాంతాల వారీగా పని విధానాలను రూపొందించడం వంటి ఉదాహరణలను ప్రధాన మంత్రి ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఇదే తరహాలో నేడు 'టీబీ ముక్త్ పంచాయత్ అభియాన్' పేరుతో కొత్త ప్రచారాన్ని కూడా ప్రారంభిస్తున్నట్లు ప్రధాని తెలియజేశారు.

టీబీ నివారణకు 6 నెలల కోర్సుకు బదులుగా 3 నెలల చికిత్సా కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభిస్తోందన్నారు. గతంలో రోగులు రోజుకు 6 నెలల పాటు మందులు తీసుకోవాల్సి వచ్చేదని, ఇప్పుడు కొత్త విధానంలో రోగి వారానికి ఒకసారి మాత్రమే మందులు తీసుకోవాల్సి ఉంటుందన్నారు.

క్షయ రహిత భారత దేశం (టీబీ ఫ్రీ ఇండియా) క్యాంపెయిన్ లో సాంకేతికత అనుసంధానం (టెక్ ఇంటిగ్రేషన్) గురించి ప్రధాన మంత్రి తెలియచేస్తూ, ఈ విషయంలో ని-క్షయ్ పోర్టల్, డేటా సైన్స్ వినియోగం ఎంతగానో దోహద పడుతున్నాయన్నారు. ఆరోగ్య మంత్రిత్వ శాఖ-ఐసిఎంఆర్ సబ్-నేషనల్ డిసీజ్ నిఘా కోసం ఒక కొత్త పద్ధతిని అభివృద్ధి చేసిందని, ఇది డబ్ల్యూహెచ్ఓతో పాటు ఈ రకమైన నమూనాను కలిగి ఉన్న ఏకైక దేశంగా భారతదేశాన్ని మార్చిందని ఆయన అన్నారు.

క్షయ వ్యాధిగ్రస్తుల సంఖ్య తగ్గుముఖం పట్టడం, కర్ణాటక, జమ్ముకశ్మీర్ లకు ఈ రోజు అవార్డు రావడం గురించి మాట్లాడుతూ, 2030 ప్రపంచ లక్ష్యానికి భిన్నంగా 2025 నాటికి క్షయ వ్యాధిని నిర్మూలించడానికి భారతదేశం చేసిన మరో ప్రధాన తీర్మానాన్ని గురించి ప్రధాన మంత్రి ప్రస్తావించారు. మహమ్మారి సమయంలో సామర్థ్యం , ఆరోగ్య మౌలిక సదుపాయాల పెంపును ప్రస్తావిస్తూ, వ్యాధిపై పోరాటంలో ట్రేస్, టెస్ట్, ట్రాక్, ట్రీట్ , టెక్నాలజీని అధికంగా

ఉపయోగించినట్టు ప్రధాన మంత్రి చెప్పారు. "భారతదేశ ఈ ప్రాంతీయ దృక్పథం లో భారీ ప్రపంచ సామర్థ్యం ఉంది'' అని ఆయన అన్నారు, ఆ సామర్థ్యాన్ని సమిష్టిగా ఉపయోగించ వలసిన అవసరాన్ని నొక్కి చెప్పారు. 80 శాతం టీబీ మందులు భారత్ లోనే తయారవుతున్నాయని తెలిపారు. 'భారతదేశ ఇటువంటి ప్రచార కార్యక్రమాలు,ఆవిష్కరణలు ,ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం నుంచి మరిన్ని దేశాలు ప్రయోజనాన్ని పొందాలని నేను కోరుకుంటున్నాను. ఈ సదస్సులో పాల్గొన్న దేశాలన్నీ ఇందుకు ఒక యంత్రాంగాన్ని అభివృద్ధి చేసుకోవచ్చు. మా ఈ సంకల్పం తప్పకుండా నెరవేరుతుందని నేను ఖచ్చితంగా అనుకుంటున్నాను - అవును, మనం టిబిని అంతం చేయగలం'' అని ప్రధాన మంత్రి పేర్కొన్నారు.

కుష్టువ్యాధి నిర్మూలనకు మహాత్మాగాంధీ చేసిన కృషిని గుర్తు చేస్తూ, అహ్మదాబాద్ లో కుష్టువ్యాధి ఆసుపత్రిని ప్రారంభించడానికి గాంధీజీని పిలిచినప్పుడు జరిగిన ఒక సంఘటనను ప్రధాన మంత్రి ఈ సందర్భంగా పంచుకున్నారు. తలుపులకు తాళం వేలాడుతూ కనిపిస్తే సంతోషిస్తానని గాంధీజీ ఈ సందర్భంగా అక్కడున్న వారితో చెప్పారని ప్రధాని గుర్తు చేశారు.

దశాబ్దాల తరబడి ఆసుపత్రి ఇలాగే కొనసాగిందని, కుష్టువ్యాధికి అంతం లేదని ప్రధాని ఆవేదన వ్యక్తం చేశారు.

కుష్టువ్యాధికి వ్యతిరేకంగా 2001లో గుజరాత్ ప్రజలు తనకు అవకాశం ఇచ్చారని, గుజరాత్ లో కుష్టువ్యాధి రేటు 23 శాతం నుంచి 1 శాతం కంటే తక్కువకు తగ్గిందని తెలిపారు. 2007లో తాను ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కుష్టువ్యాధి ఆసుపత్రిని మూసివేశారని గుర్తు చేశారు. ఇందులో సామాజిక సంస్థల పాత్ర, ప్రజల భాగస్వామ్యం గురించి కూడా ఆయన ప్రస్తావించారు అలాగే టిబికి వ్యతిరేకంగా భారతదేశం విజయం సాధిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. "నేటి నవ భారతం తన లక్ష్యాలను సాధించడంలో ప్రసిద్ధి చెందింది" అని ప్రధాన మంత్రి అన్నారు బహిరంగ మలవిసర్జన రహితంగా ఉండాలనే ప్రతిజ్ఞను సాధించడం, సౌర విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని సాధించడం, నిర్ణీత శాతం పెట్రోల్ లో ఇథనాల్ కలపాలనే లక్ష్యాన్ని నిర్ణీత సమయానికి ముందే సాధించడం ఇందుకు ఉదాహరణలుగా పేర్కొన్నారు.

''ప్రజా భాగస్వామ్యం శక్తి యావత్ ప్రపంచం విశ్వాసాన్ని పెంచుతోంది'', అని ఆయన వ్యాఖ్యానించారు. టిబికి వ్యతిరేకంగా భారతదేశం చేసిన పోరాటం విజయవంతం కావడానికి ప్రజల భాగస్వామ్యం కారణమని ఆయన పేర్కొన్నారు. టీబీ రోగులకు వ్యాధిపై అవగాహన కల్పించడంపై అందరూ సమాన శ్రద్ధ చూపాలని కోరారు.

కాశీలో కూడా ఆరోగ్య సేవల విస్తరణకు తీసుకున్న చర్యలను ప్రధాని వివరించారు. నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ వారణాసి శాఖను ఈ రోజు ప్రారంభించారు. పబ్లిక్ హెల్త్ సర్వైలెన్స్ యూనిట్ కూడా పనిచేయడం ప్రారంభించింది.

బి హెచ్ యు లోని చైల్డ్ కేర్ ఇన్ స్టిట్యూట్, బ్లడ్ బ్యాంకుల ఆధునీకరణ, మోడ్రన్ ట్రామా సెంటర్, సూపర్ స్పెషాలిటీ బ్లాక్, 70 వేల మందికి పైగా రోగులు చికిత్స పొందిన పండిట్ మదన్ మోహన్ మాలవీయ క్యాన్సర్ సెంటర్ గురించి కూడా ప్రధాని తెలిపారు.

కబీర్ చౌరా ఆసుపత్రి, జిల్లా ఆసుపత్రి, డయాలసిస్ సౌకర్యాలు, సిటి స్కాన్ సౌకర్యాలు, కాశీ గ్రామీణ ప్రాంతాలలో ఆరోగ్య సేవల విస్తరణ గురించి కూడా ఆయన ప్రస్తావించారు. వారణాసిలో ఆయుష్మాన్ భారత్ పథకం కింద 1.5 లక్షల మందికి పైగా రోగులకు ఉచిత చికిత్స లభించింది. 70 కి పైగా జన ఔషధ కేంద్రాలు రోగులకు తక్కువ ధరలకు మందులను అందిస్తున్నాయి.

ప్రసంగాన్ని ముగిస్తూ, అనుభవం, నైపుణ్యం ,సంకల్ప శక్తిని ఉపయోగించడం ద్వారా టిబిని నిర్మూలించే ప్రచారంలో భారతదేశం నిమగ్నమై ఉందని ప్రధాన మంత్రి చెప్పారు. అవసరమైన ప్రతి దేశానికి సహాయం చేయడానికి భారతదేశం నిరంతరం సిద్ధంగా ఉందని ఆయన పేర్కొన్నారు. 'సబ్ కా ప్రయాస్ (అందరి కృషి)తోనే టీబీకి వ్యతిరేకంగా మా ఉద్యమం విజయవంతమవుతుంది.

ఈ రోజు మన ప్రయత్నాలు మన సురక్షిత భవిష్యత్తు పునాదిని బలోపేతం చేస్తాయని నేను విశ్వసిస్తున్నాను, మన భవిష్యత్ తరాలకు మెరుగైన ప్రపంచాన్ని అప్పగించే స్థితిలో మనం ఉంటాము" అని ప్రధాన మంత్రి ముగించారు.

ఈ కార్యక్రమంలో ఉత్తర ప్రదేశ్ గవర్నర్ శ్రీ అనాదిబెన్ పటేల్, ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ యోగి ఆదిత్యనాథ్, కేంద్ర ఆరోగ్య ,కుటుంబ సంక్షేమ మంత్రి శ్రీ మన్సుఖ్ మాండవీయ, ఉత్తర ప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి శ్రీ బ్రిజేష్ పాఠక్, స్టాప్ టిబి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ లూసికా డిటియు తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవంసందర్భంగా ప్రధాన మంత్రి ఒక ప్రపంచ టీబీ సమ్మిట్ ను ఉద్దేశించిప్రసంగించారు. కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ, స్టాప్ టీబీ భాగస్వామ్యం సంయుక్తంగా ఈ సదస్సును నిర్వహిస్తున్నాయి. 2001 లో ఏర్పాటయిన స్టాప్ టిబి పార్టనర్ షిప్ అనేది ఐక్యరాజ్యసమితి నిర్వహించే ఒక సంస్థ, ఇది టిబి బారిన పడిన ప్రజలు, కమ్యూనిటీలు , దేశాలకు ప్రాతినిధ్యం వహిస్తుంది.

ఈ కార్యక్రమంలో భాగంగా ప్రధాన మంత్రి టీబీ ముక్త్ పంచాయత్ కార్యక్రమంతో పాటు పలు కార్యక్రమాలను ప్రారంభించారు. షార్ట్ టిబి ప్రివెంటివ్ ట్రీట్మెంట్ (టిపిటి) అధికారిక పాన్-ఇండియా విడుదల; టిబి కోసం కుటుంబ-కేంద్రీకృత సంరక్షణ నమూనా, భారతదేశ వార్షిక టిబి నివేదిక 2023 విడుదల. టీబీని అంతమొందించే దిశగా పురోగమించినందుకు ఎంపిక చేసిన రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలు, జిల్లాలకు అవార్డుల ప్రదానంలో ప్రధాన మంత్రి పాల్గొన్నారు.

మార్చి 2018లో, న్యూఢిల్లీలో జరిగిన ఎండ్ టిబి సమ్మిట్ సందర్భంగా, నిర్ణీత సమయం కంటే ఐదు సంవత్సరాలు ముందుగా, 2025 నాటికి టిబి సంబంధిత సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించాలని ప్రధాన మంత్రి భారతదేశానికి పిలుపునిచ్చారు. దేశం తన టిబి నిర్మూలన లక్ష్యాలను చేరుకోవడానికి ముందుకు సాగుతున్నప్పుడు లక్ష్యాలను మరింత చర్చించడానికి ఈ ప్రపంచ టిబి సమ్మిట్ ఒక అవకాశాన్ని అందించింది. జాతీయ టిబి నిర్మూలన కార్యక్రమాల నుండి నేర్చుకున్న విషయాలను ప్రదర్శించడానికి కూడా ఇది ఒక అవకాశం. ఈ సదస్సుకు 30 దేశాలకు చెందిన అంతర్జాతీయ ప్రతినిధులు హాజరు అవుతున్నారు.

తహశీల్దార్‌కు రేషన్ పంపిణీ వాహనదారుల సమస్యల చిట్టా..

న్యూఢిల్లీ, మార్చి 25:గిద్దలూరు మండలం రేషన్ పంపిణీ వాహనదారులు మండల డిప్యూటీ తాసిల్దార్ బివి ఎం ఎస్ ప్రసాద్ ను శనివారం కలిసి తాము ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు.. ఎం డి యు వాహనాలకు సంబంధించిన ఇన్సూరెన్స్ అమౌంట్ ప్రభుత్వం చెల్లిస్తుందని చెప్పినప్పటికీ బ్యాంక్ ఆఫ్ బరోడా వారు తమ ఇష్ట అనుసారంగా ప్రతి ఒక్క ఎండియు ఆపరేటర్ కి సుమారు 18 వేల రూపాయల నుండి 23,000 వరకు మైనస్ లో పెట్టి జీతం పడిన వెంటనే ఆ అమౌంట్ను కట్ చేయడం జరిగిందని తెలిపారు. తక్షణమే మా అమౌంట్ తమకు ఇప్పించవలసిందిగా కోరారు.

రాష్ట్రవ్యాప్తంగా ఎండియూ ఆపరేటర్స్ విధులు నిర్వహిస్తుండగా గుండెపోటుతోనూ, ఇతర అనారోగ్యంతో సుమారు 57 మంది చనిపోవడం జరిగిందిని తెలిపారు. వారికి తక్షణమే ప్రభుత్వం బీమా సదుపాయం కల్పించి వారి కుటుంబ సభ్యులకు ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.. అలాగే ఎండియు ఆపరేటర్స్ అందరికీ ప్రమాద బీమా కల్పించాలని విన్నవించారు. గత రెండు సంవత్సరాల కాలంగా పెండింగ్లో ఉన్న జీతాలను తక్షణం విడుదల చేసే విధంగా అధికారులకు ఆదేశాలు జారీ చేయవలసిందిగా వినతిపత్రంలో కోరారు. ఐసిడిఎస్ ఎం.డి.యం గత 5 నెలలుగా పంపిణీ చేసిన శాలరీ ఇంతవరకు పడలేదని, వీలైనంత త్వరగా ప్రభుత్వం నుంచి వచ్చే లాగా సహకరించాలని అపరేటర్లు కోరారు.

భారతదేశంలో ఉపాధి నివేదిక - ఒక అధికారిక ఉపాధి దృక్పథం

న్యూఢిల్లీ, మార్చి 25:కేంద్ర గణాంకాలు, కార్యక్రమాల అమలు శాఖ పరిధిలోని జాతీయ గణాంకాల కార్యాలయం (ఎన్ఎస్ఓ), దేశంలో ఉపాధి దృక్పథంపై ఒక పత్రిక ప్రకటన విడుదల చేసింది. 2017 సెప్టెంబర్ నుంచి 2023 జనవరి కాలానికి

ఈ నివేదికను విడుదల చేసింది. పురోగతిని కొన్ని కోణాల్లో అంచనా వేయడానికి, ఎంచుకున్న ప్రభుత్వ సంస్థల వద్ద ఉన్న పరిపాలన దస్త్రాలను ఆధారంగా చేసుకొని దేశంలోని ఉపాధి దృక్పథం వివరాలను ఇందులో వెల్లడించింది.

దేశంలోని మూడు ప్రధాన పథకాలైన ఉద్యోగుల భవిష్య నిధి (ఈపీఎఫ్), ఉద్యోగుల రాజ్య బీమా పథకం (ఈఎస్ఐ), జాతీయ పింఛను పథకం (ఎన్‌పీఎస్) కింద కొత్తగా నమోదైన చందాదారుల సంఖ్యను నివేదిక కోసం పరిగణ

జాతీయ రహదారుల నిర్మాణ రంగంలో వినూత్న ఆలోచనలు, సాంకేతికతలను పంచుకోవడానికి ఎన్‌హెచ్‌ఐడీసీఎల్, సీఎస్‌ఐఆర్-ఎస్‌ఈఆర్‌సీ మధ్య అవగాహన ఒప్పందం

న్యూఢిల్లీ, మార్చి 25:కేంద్ర రహదారి రవాణా ‌ జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో పని చేసే జాతీయ రహదారుల మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ (ఎన్‌హెచ్‌ఐడీసీఎల్), చెన్నైలోని సీఎస్‌ఐఆర్-ఎస్‌ఈఆర్‌సీ (స్ట్రక్చరల్ ఇంజినీరింగ్ రీసెర్చ్ సెంటర్) 23.03.2023న ఒక అవగాహన ఒప్పందంపై (ఎంవోయూ) సంతకాలు చేశాయి. జాతీయ రహదారుల నిర్మాణ రంగంలో వినూత్న ఆలోచనలు, సాంకేతికతలను పంచుకోవడానికి ఈ ఒప్పందం కుదిరింది. ఎన్‌హెచ్‌ఐడీసీఎల్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ చంచల్ కుమార్, చెన్నై సీఎస్‌ఐఆర్-ఎస్‌ఈఆర్‌సీ డైరెక్టర్ డా. ఎన్.ఆనందవల్లి ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు.

ఇరు పక్షాల మధ్య సహకారానికి ఒక వేదికను ఈ ఒప్పందం ఏర్పాటు చేస్తుంది. జాతీయ రహదారుల నిర్మాణ రంగంలో వినూత్న ఆలోచనలు, సాంకేతికతలు పంచుకోవడం, ఉమ్మడి ఆసక్తి ఉన్న వివిధ నిర్మాణ పనులు చేపట్టడం వంటి కార్యకలాపాలను పరస్పరం అంగీకరించిన నిబంధనలు, షరతుల ప్రకారం రెండు సంస్థలు కలిసి చేపట్టవచ్చు. ఈ సహకారం రహదారి రంగంలో ఆర్‌&‌డీ కార్యకలాపాలను బలోపేతం చేస్తుందని, జాతీయ రహదారుల మౌలిక సదుపాయాల రంగంలో పరిశోధన, అభివృద్ధి, శిక్షణలను నిర్వహించడం, సమన్వయం చేయడానికి దారి తీస్తుందని భావిస్తున్నారు.

ఈ సందర్భంగా ఎన్‌హెచ్‌ఐడీసీఎల్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ చంచల్ కుమార్ మాట్లాడారు. భాగస్వామ్యాలు మార్గదర్శక కార్యక్రమాల ద్వారా నాణ్యమైన పరిశోధనను పెంపొందించుకోవడానికి ప్రభుత్వం మద్దతు ఇస్తుందని అన్నారు. ప్రభుత్వం-విద్యాసంస్థ భాగస్వామ్యానికి కొత్త పారామితిని ఈ ఒప్పందం నిర్దేశిస్తుందని, సీఎస్‌ఐఆర్-ఎస్‌ఈఆర్‌సీ సాంకేతిక అధికారుల్లో అభ్యాస అభివృద్ధికి కొత్త అవకాశాలను తెరుస్తుందని అన్నారు. అంతర్గత సామర్థ్య నిర్మాణానికి కూడా ఇది ఉపయోగపడుతుందని చెప్పారు.

జాతీయ రహదారుల మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ (ఎన్‌హెచ్‌ఐడీసీఎల్) దేశంలోని కొన్ని ప్రాంతాల్లో అంతర్గత రహదారుల నిర్మాణం సహా జాతీయ రహదారుల సర్వే, ఆకృతి, నిర్మాణం, నిర్వహణ, ఆధునీకరణ పనులను చేస్తుంది. పొరుగు దేశాలతో అంతర్జాతీయ సరిహద్దులు పంచుకునే ప్రాంతాల్లో వ్యూహాత్మక రహదారుల నిర్మాణంలో పాల్గొంటుంది.

చెన్నైలోని సీఎస్‌ఐఆర్-ఎస్‌ఈఆర్‌సీ, విద్య ‌ పరిశోధనలో 'సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్'గా ఉన్న దేశంలోని ఒక ప్రధాన పరిశోధన కేంద్రం. విజ్ఞాన శాస్త్రం, సాంకేతికత, సంస్థల నిర్వహణలో ప్రపంచ నాయకులను ఇది తయారు చేస్తుంది.

ఎన్‌హెచ్‌ఐడీసీఎల్, చెన్నైలోని సీఎస్‌ఐఆర్-ఎస్‌ఈఆర్‌సీ రెండూ తమ రంగాల్లో అగ్రగామి జాతీయ సంస్థలు. జాతీయ లక్ష్యాలను సాధించడానికి కలిసికట్టుగా పని చేయాలని కోరుకుంటున్నాయి.

ప్రపంచ మత్స్య ఉత్పత్తిలో 8 శాతం దోహదం చేస్తూ మూడవ అతిపెద్ద మత్స్య ఉత్పాదక దేశం

న్యూఢిల్లీ, మార్చి 25: ప్రపంచ మత్స్య ఉత్పత్తిలో 8 శాతం దోహదం చేస్తూ మూడవ అతిపెద్ద మత్స్య ఉత్పాదక దేశంగా నిలవడమే కాక ఆక్వా కల్చర్ (చేపల పెంపకం, జలవ్యవసాయం) ఉత్పత్తిలో రెండవ స్థానంలో భారత్ నిలుస్తోంది. 2021-22లో చేపల ఉత్పత్తిలో 4.12 మిలియన్ టన్నుల సముద్ర చేపల ఉత్పత్తి,12.12 మిలియన్ టన్నుల చపల పెంపకం నుంచి వచ్చిన ఉత్పత్తితో 16.42 మిలియన్ టన్నుల ఉత్పాదన అయింది. నాణ్యత కలిగిన విత్తనాల అందుబాటు, శీతల గిడ్డంగులు, అవసరమైన మౌలికసదుపాయాల ఏర్పాటు, దిగుబడి అనంతర మౌలికసదుపాయాలు పెంచడం అన్న సవాళ్ళను కొంత వరకు ఎదుర్కొన్నారు.

2020-21వ సంవత్సరంలో ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన (పిఎంఎంఎస్‌వై)ను ప్రారంభించిన అనంతరం, దేశంలో మత్స్య ఉత్పత్తి , 2019-20లో ఉన్న 141.64 లక్షల నుంచి 162.48 లక్షల టన్నులను నమోదు చేసుకుని పెరుగుదల సరళిని చూపింది.

ఈ సమాచారాన్ని కేంద్ర మత్స్య, పశుసంవర్ధక, పాడి శాఖ మంత్రి శ్రీ పరషోత్తమ్ రూపాల శుక్రవారం రాజ్యసభకు ఇచ్చిన లిఖితపూర్వక సమాధానం ద్వారా ఇచ్చారు.

సామాజిక-ఆర్థికంగా వెనుకబడిన క్రియాశీల సంప్రదాయ మత్స్యకారుల కుటుంబాలకు జీవనోపాధి మరియు పోషకాహారం

న్యూఢిల్లీ, మార్చి 25:ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2022-23) అంతకు ముందు రెండు ఆర్థిక సంవత్సరాల్లో (2020-21 మరియు 2021-22) "ప్రధాన్ మంత్రి మత్స్య సంపద యోజన (పి.ఎం.ఎం.ఎస్.వై) కింద మత్స్యశాఖ, మత్స్య, పశుసంవర్ధక మరియు పాడిపరిశ్రమ మంత్రిత్వ శాఖ చేపల వేట నిషేధం/ లీన్ కాలంలో మత్స్య వనరుల పరిరక్షణ కోసం సామాజిక-ఆర్థికంగా వెనుకబడిన క్రియాశీల సాంప్రదాయ మత్స్యకారుల కుటుంబాలకు తగిన జీవనోపాధి మరియు పోషకాహార మద్దతుకు సంబంధించిన 21 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ప్రతిపాదనలకు ఆమోదం తెలిపింది. మొత్తం రూ.798.012 కోట్ల వ్యయంతో కూడిన ఈ ప్రతిపాదనలలో కేంద్రం వాటా రూ.298.24 కోట్లు. కేంద్ర మత్స్య, పశుసంవర్ధక మరియు పాడిపరిశ్రమ శాఖ మంత్రి శ్రీ పర్షోత్తమ్ రూపాలా ఈరోజు రాజ్యసభకు ఇచ్చిన ఒక లిఖితపూర్వక సమాధానంలో ఈ సమాచారం అందించారు.

ప్రజా పంపణీ వ్యవస్థ కింద భారతదేశంలో 19.79 కోట్ల రేషన్ కార్డుల డిజిటలీకరణ

న్యూఢిల్లీ, మార్చి 25:జాతీయ ఆహార భద్రత చట్టం (ఎన్ఎఫ్ఎస్ఏ) కింద ఇప్పటి వరకు జారీ చేసిన మొత్తం 19.79 కోట్ల రేషన్ కార్డులను ప్రజా పంపిణీ వ్యవస్థ సంస్కరణల ప్రకారం డిజిటలీకరించారు. అన్ని రాష్ట్రాలు/యూటీలు పారదర్శకత పోర్టల్/పీడీఎస్ పోర్టల్‌ను కూడా అభివృద్ధి చేశాయి.

ప్రజా పంపణీ వ్యవస్థ (పీడీఎస్) సంస్కరణల కింద ఎఫ్‌పీఎస్‌ల్లో ఎలక్ట్రానిక్ పాయింట్ ఆఫ్ సేల్ (ఈపోస్) పరికరాలను ఏర్పాటు చేయడం ద్వారా, దాదాపు 100% (5.34 లక్షల ఎఫ్‌పీఎస్‌ల్లో దాదాపు 5.33 లక్షలు) చౌక ధరల దుకాణాల (ఎఫ్‌పీఎస్‌లు) ఆటోమేషన్ సాధించడం జరిగింది.

లబ్ధిదారుల వేలిముద్ర ప్రమాణీకరణ, లావాదేవీ సమాచారాన్ని ఎలక్ట్రానిక్ రూపంలో సేకరించడం కోసం ఈ ఆటోమేషన్ జరిగింది. దేశవ్యాప్తంగా కేటాయించిన మొత్తం ఆహార ధాన్యాల్లో దాదాపు 95%ను, లబ్ధిదారుల వేలిముద్రలు/ఆధార్ ప్రమాణీకరణ తర్వాత ఈపోస్ పరికరాల ద్వారా పంపిణీ చేయడం జరుగుతోంది. జాతీయ ఆహార భద్రత చట్టం కింద లక్ష్యిత ప్రజా పంపిణీ వ్యవస్థ (టీపీడీఎస్) మొత్తానికి, భారత ప్రభుత్వ ఇతర సంక్షేమ పథకాల (ఓడబ్ల్యూఎస్) ద్వారా అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో 2024 సంవత్సరం నాటికి దశల వారీగా బలవర్ధక బియ్యాన్ని సరఫరా చేయడానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. దేశవ్యాప్తంగా దశల వారీగా ఈ కార్యక్రమం అమలు ప్రణాళిక ఈ కింది విధంగా ఉంటుంది:

ప్రస్తుతం 27 రాష్ట్రాలు/యూటీలు టీపీడీఎస్ ద్వారా బలవర్ధక బియ్యాన్ని పంపిణీ చేస్తున్నాయి. 05.03.2023 నాటికి, దశ ఎఎ కింద, టీపీడీఎస్ ద్వారా సుమారు 95.72 లక్షల మెట్రిక్ టన్నుల (ఎల్ఎంటీ) బలవర్ధక బియ్యం పంపిణీ జరిగింది. జాతీయ ఆహార భద్రతా చట్టం కింద నిజమైన లబ్ధిదారులకు ఆధార్ ప్రమాణీకరణ ద్వారా ఆహారధాన్యాల పంపిణీ కోసం దాదాపు 100% చౌక ధరల దుకాణాలు ఈపోస్ పరికరాలను కలిగి ఉన్నాయి.

అంధులు అన్ని రంగాలలో రాణించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

-ఆల్ ఇండియా కాన్ఫెడరేషన్ ఆఫ్ ది బ్లైండ్ ఫౌండర్ డాక్టర్ జవహర్ లాల్ కౌల్

హైదరాబాద్, మార్చి 25 : అంధులు అన్ని రంగాలలో రాణించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆల్ ఇండియా కాన్ఫెడరేషన్ ఆఫ్ ది బ్లైండ్ ఢిల్లీ ఫౌండర్ సెక్రటరీ జనరల్ డాక్టర్ జవహర్ లాల్ కౌల్ పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం ఎల్బి నగర్ చింతలకుంట చెక్ పోస్ట్ జహంగీర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన డెవలప్‌మెంట్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ ది బ్లైండ్(డిడబ్ల్యూఎబి) తెలంగాణ రాష్ట్ర కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమానికి కౌల్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. డెవలప్‌మెంట్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ ది బ్లైండ్(డిడబ్ల్యూఎబి) తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఆలిండియా కాన్ఫెడరేషన్ ఆఫ్ బ్లైండ్(ఏఐసీబి) కార్యదర్శి పొన్నగోటి చొక్కారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కవులను శాలువాలు, పూల మాలలు మెమోంటోలతో కౌల్ ఘనంగా సన్మానించారు. అనంతరం కౌల్ మాట్లాడుతూ గత 56 ఏళ్లుగా అంధుల అభ్యున్నతికి తమ సంస్థ ద్వారా ఉపకార వేతనాలు, పెన్షన్లు అందజేస్తున్నామన్నారు. రూ.300 వందలతో ప్రారంభం అయి రూ.400 కోట్లు వంపిణీ దేశవ్యాప్తంగా చేశామన్నారు. వర్క్ షాప్ లు నిర్వహించుకునేందుకు అంధుల భవనానికి ప్రభుత్వం స్థలం కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. యూపీ ప్రతాప్ ఘాట్ లో గత మూడేళ్లుగా 160 మంది అంధులకు రూ.15 వేలు అందజేసి వృత్తి నైపుణ్యంలో శిక్షణ ఇచ్చామన్నారు. నల్లగొండ జిల్లాలో వరుసగా కమ్యూనిటి బేస్ రెహాబిలేషన్ నిర్వహించామని అన్నారు. చొక్కారావు మాట్లాడుతూ తమ సంస్థచే నిర్వహించబడుతున్న నల్లగొండ అంధుల పాఠశాల సుమారు 500 మంది విద్యార్థులు ఉన్నత చదువులను అభ్యసిస్తున్నారని తెలిపారు. సుమారు 100 పైగా ఉద్యోగాలలో స్థిరపడ్డారని చెప్పారు. హైదరాబాదులో ఇంతవరకు తాత్కాలిక కార్యాలయమే ఉండేదని నేడు మూర్తిస్థాయి కార్యాలయాన్ని ప్రారంభించామని తెలిపారు. అంధులకు ఇబ్బంది కరంగా ఉన్న జివొ.27ను వెంటనే రద్దు చేయాలన్నారు. సిఎం కెసిఆర్ బిఆర్ఎస్ పార్టీ పెట్టి చురుకు పాత్ర పోషిస్తున్నందున కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు బ్లైండ్ లకు ఓకే భాష ఉండేలా కృషి చేయాలని అన్నారు. త్రిభాష సూత్రం అమలు చేయాలన్నారు. లేదా గతంలో మాదిరిగా 6 నుంచి 10 వరకు పరీక్షలు నిర్వహించాలన్నారు. అంధుల కోసం అన్ని ప్రత్యేక పాఠశాలలను ఒకే గొడుగు కిందకు సంక్షేమ శాఖ లేదా విద్యా శాఖ కిందకు తీసుకురావాలన్నారు. తెలంగాణలోని 4 అంధ పాఠశాలలకు బోధనా మాధ్యమం అంటే తెలుగు మీడియం నుండి ఇంగ్లీషు మీడియం వరకు ఇంగ్లిష్‌గా మార్చాలన్నారు. మొత్తం 3 భాషల్లో అంటే స్థానిక భాష, ఇంగ్లీష్, హిందీలో చదువుకోవడానికి అనుమతించడం ద్వారా దేశంలో రాష్ట్రంలోనైనా పని చేయగలిగే అవకాశం ఉంటుందన్నారు. కాశ్మీర్‌లోని శ్రీనగర్‌లో 28 జూలై 1944న జన్మించిన కౌల్ ఆయన చిన్న వయసులోనే మశూచి కారణంగా కంటి చూపును కోల్పోయారన్నారు. అమృత్‌సర్ అంధుల కళాశాలలో అత్యధిక మార్కులు సాధించి విద్యారంగంలో అగ్రశ్రేణి విద్యార్థిగా గుర్తింపు తెచ్చుకున్నాడని తెలిపారు. 1967లో పంజాబ్ యూనివర్శిటీ నుంచి సంస్కృతంలో బీఏ చేశారన్నారు. మే 1967లో లండన్ నుండి వచ్చిన రిటైర్డ్ ప్రొఫెసర్ మదన్‌లాల్ ఖండైవాల్ సహాయంతో ఢిల్లీలో అంధుల కోసం శిక్షణ, పునరావాస సొసైటీని స్థాపించారని తెలిపారు. 2000 సంవత్సరంలో ప్రభుత్వ ఉద్యోగం నుండి స్వచ్ఛంద పదవీ విరమణ తీసుకుని 1987లో 'ఆల్ ఇండియా ఫెడరేషన్ ఆఫ్ ది బ్లైండ్'ని స్థాపించారన్నారు. దేశంలోనే అతిపెద్ద 'బ్రెయిలీ ప్రెస్'ని స్థాపించి కౌల్ ను భారత ప్రభుత్వం ఈ బ్రెయిలీ ప్రెస్‌ని రెండుసార్లు ఉత్తమ బ్రెయిలీ ప్రెస్‌గా ప్రకటించిందని తెలిపారు. 2014లో భారత ప్రభుత్వంచే 'పద్మశ్రీ' అవార్డు అందుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి, డ్వాబ్ వైస్ ప్రెసిడెంట్ కర్నాటి విజయ్ కుమార్, డ్వాబ్ ప్రెసిడెంట్ కొల్లు వెంకటసుబ్బయ్య, ఆల్ ఇండియా రేడియో దక్షిణామూర్తి, అంజయ్య, స్వప్న తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి అన్నదానం చేసిన బాబు రావు, బ్యాగులు పంపిణీ చేసిన సాయి ప్రసాద్ రెడ్డి లకు చొక్కారావు కృతజ్ఞతలు తెలిపారు.

బెంగళూరులో "మాదక ద్రవ్యాల రవాణా మరియు జాతీయ భద్రత" అంశంపై అధ్యక్షత వహించిన కేంద్ర హోమ్ శాఖ మంత్రి శ్రీ అమిత్ షా

న్యూఢిల్లీ, మార్చి 25: "మాదక ద్రవ్యాల రవాణా మరియు జాతీయ భద్రత" అనే అంశంపై కర్ణాటకలోని బెంగళూరులో శుక్రవారం జరిగిన ప్రాంతీయ మహాసభకు కేంద్ర హోమ్ శాఖ మరియు సహకార శాఖల మంత్రి శ్రీ అమిత్ షా అధ్యక్షత వహించారు. ఈ మహాసభలో ఐదు దక్షిణాది రాష్ట్రాలు , మూడు కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన ప్రతినిధులు హాజరయ్యారు. మాదక ద్రవ్యాల నియంత్రణ బ్యూరో స్వాధీనం చేసుకున్న రూ. 1235 కోట్ల విలువైన 9,298 కిలోల మత్తుమందులు, మాదకద్రవ్యాలను కేంద్ర హోమ్ మంత్రి సమక్షంలో ధ్వంసం చేశారు. అది కాకుండా, కర్ణాటకలోని శివమొగ్గలో కొత్త క్యాంపస్ ఏర్పాటు కోసం 'రాష్ట్రీయ రక్షా యూనివర్సిటీ' మరియు కర్ణాటక ప్రభుత్వం మధ్య కుదిరిన అవగాహన ఒప్పందంపై మంత్రి సమక్షంలో సంతకాలు చేశారు.

ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ నేతృత్వంలో భారత ప్రభుత్వం మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా చర్యలు తీసుకుంటోంది. ఇండియాను మాదకద్రవ్యరహిత దేశంగా మార్చడానికి ఏ మాత్రం క్షమకు తావులేని విధానం ఆచరిస్తోందని కేంద్ర హోమ్ మంత్రి మరియు సహకార శాఖ మంత్రి తమ ప్రసంగంలో పేర్కొన్నారు.

ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ లో భాగంగా మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా 2022 జూన్ 1వ తేదీ నుంచి చేపట్టిన 75 రోజుల ప్రచారోద్యమంలో 75,000 కిలోల మాదకద్రవ్యాలను, మత్తుమందులను ధ్వంసం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ఆయన చెప్పారు. అయితే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో నిర్దేశిత లక్ష్యానికి మించి ఎన్నో రెట్లు ఎక్కువగా రూ.8,409 కోట్ల విలువైన 5,94,620 కిలోల మాదక ద్రవ్యాలను ధ్వంసం చేయడం జరిగిందని హోమ్ మంత్రి తెలిపారు. మొత్తం ధ్వంసం చేసిన మాదక ద్రవ్యాలలో రూ. 3,138 కోట్ల విలువైన 1,29,363 కిలోల మాదకద్రవ్యాలను ఒక్క ఎన్ సి బి మాత్రమే ధ్వంసం చేసిందన్నారు.

ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ ఆదేశం మేరకు హోమ్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ మాదక ద్రవ్యాల నిర్మూలనకు త్రివిధ మార్గాన్ని అనుసరిస్తున్నదని శ్రీ అమిత్ షా తెలిపారు. సంస్థాగత నిర్మాణక్రమాన్ని పటిష్టం చేయడం , మాదక ద్రవ్యాల నియంత్రణకు సంబంధించిన అన్ని సంస్థలకు సాధికారత కల్పించడం మరియు ఆ సంస్థల మధ్య సమన్వయం దృఢపరచడం మరియు ప్రజలను జాగృతం చేసేందుకు ప్రచారోద్యమం నిర్వహించడం త్రివిధ మార్గాలు.

మాదక ద్రవ్యాల రవాణా కేవలం ఒక్క రాష్ట్రానికో లేక కేంద్రానికి మాత్రమే సంబంధించినది కాదని, ఇది మొత్తం జాతికి సంబంధించిన సమస్య అని మరియు ఈ సమస్య పరిష్కారం కోసం జాతీయ స్థాయిలో మరియు ఐక్యంగా ప్రయత్నాలు జరగాలని ఆయన అన్నారు.

మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాటం ప్రభుత్వం మాత్రమే కాక ప్రజలు కూడా పోరాటం చేయాలని ఆయన అన్నారు. ఈ సమస్యను ఎదుర్కోవడానికి, మాదక ద్రవ్యాల నియంత్రణకు సమన్వయం కోసం క్రమం తప్పకుండా జిల్లా స్థాయిలో మరియు రాష్ట్ర స్థాయిలో సమావేశాలు జరపాలని కూడా ఆయన ఉద్ఘాటించారు.

మాదక ద్రవ్యాల రవాణా యంత్రాంగం నడ్డివిరిచి చిన్నాభిన్నం చేయడానికి మాదకద్రవ్యాల కేసులను సమగ్రంగా పరిశోధించాలని / దర్యాప్తు చేయాలని, ఇందుకోసం కింది నుంచి పైకి మరియు పై నుంచి కిందకు విధానాన్ని అవలంభించాలని కేంద్ర హోమ్ మంత్రి ఉద్ఘాటించారు.

ఏ కేసు కూడా వేరుగా పరిశోధించరాదని ఆయన అన్నారు. ఏడేళ్లలో 2006-2013 సంవత్సరాల మధ్య మొత్తం 1257 కేసులు నమోదయ్యాయని, 2014-2022 సంవత్సరాలలో అవి 152 శాతం పెరిగి 3172కు చేరాయని , అదే సమయంలో అరెస్టయిన వారి సంఖ్య 260 శాతం పెరిగి 1362 నుంచి 4888కు చేరాయని అన్నారు. అదే విధంగా 2006-2013 మధ్య 1.52 లక్షల కిలోల మత్తు మందులు, మాదక ద్రవ్యాలను పట్టుకోగా 2014-2022 నాటికి అవి రెట్టింపై 3.30 లక్షల కిలోలకు చేరాయి. 2006-2013 మధ్య స్వాధీనం చేసుకున్న మాదక ద్రవ్యాల విలువ రూ. 768 కోట్లు కాగా 2014-2022 మధ్య కాలానికి స్వాధీనం చేసుకున్న వాటి విలువ 25 రెట్లు పెరిగి రూ. 20,000 కోట్లకు చేరింది.

దేశంలో మాదక ద్రవ్యాల నిర్మూలన ప్రచారోద్యమం ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ నాయకత్వంలో చురుకుగా సాగుతున్నదని హోమ్ మంత్రి తెలిపారు. ఈ లక్ష్య సాధనకోసం నాలుగు స్తంభాల వంటి మార్గాలను ఎంచుకున్నారు. అవి: మాదక ద్రవ్యాలను గుర్తించడం, సరఫరాదారుల యంత్రాంగం నాశనం చేయడం, నేరస్థులను నిర్బంధించడం, ఈ వ్యసనానికి బానిసలుగా మారిన వారికి పునరావాసం కల్పించడమని మంత్రి తెలిపారు. మాదక ద్రవ్యాల రవాణాకు వ్యతిరేకంగా సమర్థవంతంగా చర్యలు తీసుకోవడానికి అన్ని రాష్ట్రాలు ఎన్ సి ఓ ఆర్ డి (ఔఆఖీఆ) పోర్టల్ మరియు నిదాన్ (ఔఎఆంఔ) వేదికను సక్రమంగా వినియోగించుకోవాలని ఆయన అన్నారు. ఈ పోరాటాన్ని సమర్థవంతంగా జరిపి నిర్ణయాత్మక చర్యలు తీసుకోవడాన్ని వివిధ రాష్ట్రాలలో మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక దళాలను (ఎజీబఎ ఈనీతీఇవ) శక్తివంతంగా మార్చాలని ఆయన అన్నారు. దానితో పాటు మాదక ద్రవ్యాలు, మనిషి ప్రవర్తన, మెదడుపై ప్రభావం చూపే మత్తు పదార్థాలకు సంబంధించిన చట్టం (ఔఆఖూ ంఇఆబి) నిబంధనలు ఖచ్చితంగా అమలు చేయాలని శ్రీ అమిత్ షా అన్నారు. ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ నాయకత్వంలో మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా 'ప్రభుత్వం సంపూర్ణంగా కలసికట్టుగా పనిచేసే పద్ధతి'ని కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తోందని, ఇందుకోసం అన్ని ప్రభుత్వ శాఖలు, సంస్థల మధ్య సహకారం, సమన్వయము, భాగస్వామ్యం పెంపొందించారు. ఆ విధంగా ప్రభుత్వం మాదకద్రవ్యరహిత ఇండియా దిశగా ముందడుగు వేస్తోందని కూడా మంత్రి తెలియజేశారు. ఇవన్నీ కాకుండా దక్షిణాది సముద్ర మార్గంలో గట్టి నిఘా అవసరమని, ఇందుకోసం తీరప్రాంత భద్రత మరియు సముద్ర మార్గాలపై దృష్టిని కేంద్రీకరించి కాపాడాలని కూడా మంత్రి అన్నారు.

మహారాష్ట్రలో భారీ బహిరంగ సభ.. గులాబీ బాసుల హడావిడి..

నిజామాబాద్, మార్చి 25: నాందేడ్ జిల్లాలో గులాబీ బాసులు తమ హడావిడి చేస్తున్నారు. నాందేడ్ జిల్లాలోని లోహా కందార్ నియోజకవర్గాల్లో ఈ నెల 26న తెలంగాణ ముఖ్యమంత్రి భారీ బహిరంగ సభలో పాల్గొని మహారాష్ట్ర వాసులకు తన ప్రసంగాన్ని అందించనున్నారు. నిజామాబాద్ జిల్లాకు చెందిన ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ఈ సభ సక్సెస్ చేసేందుకు ఇన్ చార్జిగా బాధ్యతలు చేపడుతున్నారు. మహారాష్ట్ర ప్రజల్ని కాకుండా తెలంగాణ వాసులను కూడా పెద్ద ఎత్తున ఈ సభకు తరలించి గులాబీ బాస్ తెలంగాణ ముఖ్యమంత్రి సభను విజయవంతం చేసేందుకు వారి శాయా శక్తుల కృషి చేస్తున్నారు. బోధన్ ఎమ్మెల్యే షకీల్ సైతం గత వారం రోజులుగా నాందేడ్ ప్రాంతంలో మకాం వేసి మహారాష్ట్ర ప్రజలకు తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను వివరిస్తున్నారు. ఎమ్మెల్యేల అనుచరుల సైతం ప్రతి రోజు పెద్ద ఎత్తున నాందేడ్ ప్రాంతాన్ని చేరుకుని ఆ ప్రాంత ప్రజలకు తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తున్నారు. దేశంలోనే సంక్షేమ పథకాల అమల్లో తెలంగాణ ప్రభుత్వం నెంబర్ వన్ స్థానంలో ఉందని భారతదేశంలో కేసీఆర్ నాయకత్వాన్ని ప్రజలందరూ బలపరిస్తే దేశ ప్రజలందరికి తెలంగాణ సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరి ఇంటికి చేరుతాయని నాయకులు వివరిస్తున్నారు. నిజాంబాద్ జిల్లాకు ఆదిలాబాద్ కు సరిహద్దు ప్రాంతంలో ఉన్న మహారాష్ట్ర నాందేడ్ జిల్లాలో ప్రజలకు సత్సంబంధాలు ఉన్నాయి. సంబంధాలు ఉన్న తెలంగాణ గులాబీ పార్టీకి చెందినవారు ప్రతినిత్యం పెద్ద ఎత్తున మహారాష్ట్ర చేరుకొని ప్రచారాన్ని చేపడుతున్నారు. అందరి లక్ష్యం కేసీఆర్ సభను విజయవంతం చేయడమేనని అంటున్నారు. నాందేడ్ జిల్లాలోని శివాజీ సగర్ కడక్పూర్ మాలే కాలనీలో ఆర్మూర్ కు చెందిన అధ్యక్షులు పూజా సరేందర్ పండిత్ ప్రేమ్ సుంకరి రవి దొడ్డి శామ్ సంతోష్ షేక్ అజీమ్ లింగారెడ్డి రియాజ్ గణేష్ కృష్ణ రాజేశ్వర్ జై శ్రీ తదితరులు పెద్ద ఎత్తున ప్రచారాన్ని చేపడుతున్నారు.

పశుసంవర్ధక పాడిపరిశ్రమ శాఖ దేశీయ గోవు జాతుల అభివృద్ధి పరిరక్షణ కోసం రాష్ట్రీయ గోకుల్ మిషన్‌ను అమలు

న్యూఢిల్లీ, మార్చి 25:డిసెంబరు 2014 నుండి స్వదేశీ గోవు జాతుల అభివృద్ధి పరిరక్షణ గోవుల జనాభా జన్యుపరమైన నవీకరణ కోసం. రూ.2400 కోట్ల కేటాయింపుతో 2021-?22 నుండి 2025-?26 వరకు డిపార్ట్‌మెంట్ సవరించిన పునర్నిర్మించిన పథకాల క్రింద ఈ పథకం కొనసాగుతుంది. రాష్ట్రీయ గోకుల్ మిషన్ కింద రైతులకు ఈ క్రింది సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి:

50శాతం కంటే తక్కువ కవరేజీ ఉన్న జిల్లాల్లో కృత్రిమ గర్భధారణ కవరేజీని విస్తరించడానికి దేశవ్యాప్తంగా కృత్రిమ గర్భధారణ కార్యక్రమాన్ని అమలు చేయడం. కాంపోనెంట్ కింద అధిక జన్యు యోగ్యత కలిగిన ఎద్దుల వీర్యంతో కృత్రిమ గర్భధారణ సేవలు రైతుల ఇంటి వద్ద ఉచితంగా అందుబాటులో ఉంచబడ్డాయి.

బోవిన్‌ల వేగవంతమైన జన్యు నవీకరణ కోసం బోవిన్ ఇన్-విట్రో ఫెర్టిలైజేషన్ టెక్నాలజీ (ఐవీఎఫ్)ని ఉపయోగించి యాక్సిలరేటెడ్ బ్రీడ్ ఇంప్రూవ్‌మెంట్ ప్రోగ్రామ్‌ను అమలు చేయడం. కాంపోనెంట్ సబ్సిడీ కింద ప్రతి గర్భిణికి రూ. 5000 చొప్పున ఈ కార్యక్రమంలో పాల్గొనే రైతులకు అందుబాటులో ఉంచారు. 90శాతం కంటే ఎక్కువ ఖచ్చితత్వంతో ఆడ దూడల ఉత్పత్తి కోసం సెక్స్ క్రమబద్ధీకరించబడిన వీర్యం ఉపయోగించి వేగవంతమైన జాతి అభివృద్ధి కార్యక్రమం. కాంపోనెంట్ సబ్సిడీ కింద రూ. 750 లేదా నిశ్చయమైన గర్భధారణపై సెక్స్ సార్టెడ్ వీర్యం ధరలో 50శాతం రైతులకు అందుబాటులో ఉంచబడుతుంది. వ్యవస్థాపకత అభివృద్ధికి వ్యాధి రహిత కోడెలను అందుబాటులో ఉంచడానికి జాతి గుణకార క్షేత్రాన్ని ఏర్పాటు చేయడం. కాంపోనెంట్ కింద 50శాతం మూలధన రాయితీ అర్హులైన వ్యాపారవేత్తలకు అందుబాటులో ఉంటుంది. వ్యక్తిగత/స్వయం సహాయక బృందాలు/రైతుల సహకార సంస్థలు/రైతుల ఉత్పత్తిదారుల సంస్థలు/జాయింట్ లయబిలిటీ గ్రూప్‌లు సెక్షన్ 8 కంపెనీలు ఇందుకు అర్హులు. బ్రీడ్ మల్టిప్లికేషన్ ఫారమ్ స్థాపనలో సహాయం చేసే వ్యవస్థాపకులు పశుసంవర్ధక మౌలిక సదుపాయాల అభివృద్ధి నిధి కింద 3శాతం వడ్డీ రాయితీకి కూడా అర్హులు.

నాణ్యమైన కృత్రిమ గర్భధారణ సేవలు వెటర్నరీ ప్రథమ చికిత్సను రైతుల ఇంటి వద్దకే అందజేయడం కోసం విద్యావంతులైన గ్రామీణ యువతను గ్రామీణ భారతదేశంలో (మైత

సీనియర్ జర్నలిస్టు పాశంకు అండగా అభయ హాస్పిటల్

- టియుడబ్ల్యూజే టీజేఏఫ్ నేతల సమక్షంలో నిత్యావసర వస్తువుల కిట్ అందజేత
- మానవీయతను చాటుకున్న డాక్టర్ ఎమ్.ఎ కరీమ్
- ఆపదలో ఉన్నవారికి డాక్టర్ కరీమ్ ఆపన్నహస్తం
- కృతజ్ఞతలు తేలిపిన టీయూడబ్ల్యూజే టీజేఏఫ్ బాధిత జర్నలిస్ట్ కుటునీబం

ఖమ్మం,మార్చి 25: (నేటి నిజం ప్రతినిధి): మూడు నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడి, మంచానికి పరిమితమయ్యారు ప్రముఖ వార్త జర్నలిస్ట్ పాశం వెంకటేశ్వర్లు, వైద్యసేవల్లో భాగంగా తన ఇంటిలోని విశ్రాంతి తీసుకుంటున్నాడు.

ఖమ్మంలోని చందమామ అపార్ట్మెంట్లో నివాసం ఉంటున్న జర్నలిస్ట్ పాశం వెంకటేశ్వర్లు కుటుంబాన్ని ఆదుకునేందుకు ఖమ్మం జిల్లా కేంద్రంలోని శ్రీ అభయ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ చైర్మన్-సీఈవో డాక్టర్ కరీమ్ పెద్ద మనసు చాటుకున్నారు. ఖమ్మం జిల్లా టియూడబ్ల్యూజే టిజేఎఫ్ నేతల సమక్షంలో జర్నలిస్టు పాశంకు రంజాన్ మాసంలో భాగంగా అల్లాహ్ పేరుతో కిట్ ను అందజేశారు.

ఈసందర్భంగా అభయ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ కరీమ్ మాట్లాడుతూ.. దానధర్మాలు చేసే గుణం ప్రతి ఒక్కరిలో ఉండాలని రంజాన్ మాసంలో ఒక పుణ్యం చేస్తే 70 పుణ్యాలతో సమానమని ఈమాసంలో నిరుపేద జర్నలిస్టు కుటుంబానికి తన వంతు సహాయ సహకారాలలో భాగంగా 25 కేజీల రైస్ బ్యాగ్ తో పాటూ నెలకు సరిపడా నిత్యావసరవస్తువులు అందించడం తనకు దక్కిన అదృష్టంగా భావిస్తున్నానని, ఇలాంటి బాధిత జర్నలిస్టు కుటుంబానికి సేవా కార్యక్రమాలతో పాటుగా తన ఆసుపత్రి అభయలో వైద్య సేవలు కూడా అందిస్తామని వెల్లడించారు. యూనియన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రారవి, ఐజేయు జాతీయ కౌన్సిల్ సభ్యులు వెన్నబోయిన సాంబశివరావుల సమక్షంలో వితరణ చేశారు. అనంతరం యూనియన్ నేతలు ఆకుతోట ఆదినారాయణ, చిర్రారవి, వెన్నబోయిన సాంబశివరావు మాట్లాడుతూ.. జర్నలిస్టు కుటుంబానికి డాక్టర్ కరీం ఆపన్నహస్తం అందించడం మాటల్లో చెప్పలేనిదని డాక్టర్ కరీం సేవలను వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా సహాయ కార్యదర్శి ఎస్కె జానిపాషా, యూనియన్ నగర ప్రధాన కార్యదర్శి అమరవరపు కోటేశ్వరరావు, టేనీజు ఖమ్మం నగర అధ్యక్షులు యలమనీదల జగదీష్, కార్యదర్శి అశోక్, నాయకులు సాయి తదితరులు పాల్గొన్నారు.

విడిపోయిన వారందరినీ ఏకతాటిపైకి తెచ్చి అన్ని చోట్లా గెలిచి తీరుతాం

-అన్నాడీఎంకే అసమ్మతి వర్గం నాయకురాలు శశికళ

చెన్నై, మార్చ్ 25 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); త్వరలో ఓపీఎస్ తనను కలుసుకునే అవకాశం ఉందని, తామంతా ఒకే పార్టీకి చెందినవారం కాబట్టి ఎప్పుడైనా కలుసుకుని రాజకీయ పరిస్థితులపై చర్చిస్తామన్నారు అన్నాడీఎంకే అసమ్మతి వర్గం నాయకురాలు శశికళ విడిపోయిన వారందరినీ ఏకతాటిపైకి తెచ్చి లోక్‌సభ ఎన్నికల్లో అన్ని చోట్లా గెలిచి తీరుతామని శశికళ ధీమా వ్యక్తం చేశారు. శాసనసభలో ఆన్‌లైన్ రమ్మీ నిషేధ చట్టానికి మద్దతుగా మాజీముఖ్యమంత్రి ఒ. పన్నీర్‌సెల్వం ప్రకటనను నిరసిస్తూ మరో మాజీ ముఖ్యమంత్రి ఎడప్పాడి పళనిస్వామివర్గీయులు గలాభా చేయడం గర్హనీయమని అన్నాడీఎంకే అసమ్మతి వర్గం నాయకురాలు శశికళ పేర్కొన్నారు. తిరువారూరులో కొన్ని ప్రైవేటు కార్యక్రమాల్లో పాల్గొనే నిమిత్తం నాగపట్టినం వెళ్ళిన శశికళ అక్కడి మీడియాతో మాట్లాడుతూ శాసనసభలో ప్రజాప్రతినిధులు ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడమే ప్రజాస్వామ్య లక్షణమని, ఆ దిశగానే ఓపీఎస్ ఆన్‌లైన్ నిషేధ చట్టానికి మద్దతుగా ప్రసంగించడం తప్పుకాదన్నారు. అదే సమయంలో ఓపీఎస్‌కు నిరసనగా అన్నాడీఎంకే శాసనసభ్యులంతా సభలో గలాభా చేయడం గర్హనీయమన్నారు. ఈపీస్ వర్గీయులకు నిరసన తెలుపటం వల్ల తాను ఓపీఎన్‌వర్గానికి మద్దతు ఇస్తున్నట్లు అపోహ పడకూడదని అన్నారు. ఈపీఎస్, ఓపీఎస్‌వర్గీయుల గొడవ లోక్‌సభ ఎన్నికల ఫలితాలపై ఎలాంటి ప్రభావం చూపదన్నారు.

పెండింగ్ కేసులను తగ్గించాలి.. సీ.పీ సుబ్బారాయుడు

కరీంనగర్, మార్చి 25:పోలీస్ స్టేషన్లకు చెందిన ఎస్ హెచ్ఓ లు పెండింగ్ కేసులు తగ్గించేందుకు ప్రత్యేక ప్రాధాన్యతనివ్వాలని కరీంనగర్ పోలీస్ కమిషనర్ ఎల్ సుబ్బరాయుడు ఆదేశించారు. పెండింగ్ కేసులు పరిమిత సంఖ్యకు లోబడి ఉండాలని చెప్పారు. శనివారం కరీంనగర్ కమిషనరేట్ లోని ఎస్ హెచ్ఓ లు, కోర్టుడ్యూటీ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ ఎల్ సుబ్బరాయుడు మాట్లాడుతూ? నేరాలను ఛేదించడాన్ని సవాల్ గా తీసుకోవడంతోపాటు నియంత్రణకు పగడ్బందీ చర్యలు తీసుకోవాలన్నారు. అసాంఘీక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపాలని ఆదేశించారు. ప్రతినేర సంఘటనలో నిందితులకు శిక్షింపబడేలా అన్నిస్థాయిలకు చెందిన అధికారులు పరస్పర సహకారంతో కృషిచేయాలని చెప్పారు. ప్రతి కేసులోని దశలను సంబంధిత అధికారులకు ఎప్పటికప్పుడూ తెలియజేస్తూ పటిష్టమైన చర్యలు తీసుకోవడం ద్వారా నిందితులు శిక్షింపబడుతారనే విషయాన్ని గుర్తించాలని పేర్కొన్నారు. ఏనేర సంఘటనైనా ఒక ఛాలెంజ్ గా తీసుకుని ప్రణాళికబద్ధంగా ముందుకు సాగితే సఫలీకృతం అవుతామనే విషయాన్ని గుర్తించాలని తెలిపారు. నిందితులు శిక్షింపబడటం ద్వారా పోలీస్ శాఖ ప్రతిష్ఠ పెంపొందడంతోపాటు అన్నివర్గాల ప్రజల్లో పాలీసుల పట్ల నమ్మకం పెరుగుతుందని పేర్కొన్నారు. నిందితులు శిక్షింపబడటం ద్వారా నేరాలు నియంత్రణలోకి రావడంతోపాటు పాతనేరస్థులు జైలుశిక్షలు విధించబడుతాయనే భయంతో నేరాలకు పాల్పడకపోయే అవకాశాలున్నాయని పేర్కొన్నారు.

చిన్నచిన్న నేర సంఘటనలను నియంత్రించేందుకు ఈ-పెట్టి కేసులను నమోదు చేయాలని తెలిపారు. ఆకస్మిక వాహనాల తనిఖీలతో పాటు డ్రంకెన్ డ్రైవ్ లను నిర్వహించాలని చెప్పారు. పెండింగ్ లో ఉన్న నాన్ బెయిలబుల్ వారెంట్లను తగ్గించాలని చెప్పారు. పెండింగ్ వారెంట్ లను అమలు చేయడం ఛాలెంజ్ గా తీసుకోవాలని తెలిపారు. పెండింగ్ వారెంట్ల అమలు ద్వారా కేసుల సంఖ్య తగ్గుతుందని సూచించారు. సమర్థవంతమైన సేవలందించే అన్నిస్తాయిలకు చెందిన పోలీసులకు ప్రోత్సహకాలను అందజేస్తామని హామీ ఇచ్చారు. సిసి కెమెరాల ఏర్పాటులో అన్నివర్గాల ప్రజలను భాగస్వాములన చేయాలని తెలిపారు. సాంకేతిక కారణాలతో పనిచేయని సిసి కెమెరాలకు మరమ్మతులు చేయించాలని చెప్పారు.. పోలీస్ స్టేషన్ ఆవరణలో పనిచేయని సిసి కెమెరాలను కమిషనరేట్ కేంద్రంలోని నిపుణులను సంప్రదించి బాగుచేయించాలని సూచించారు. సోషల్ మీడియాను దుర్వినియోగం చేసేవారిపై కేసులు నమోదు చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో అడిషనల్ డిసిపి (పరిపాలన) జి చంద్రమోహన్, ఏసిపి పి కాశయ్య, ఎస్బిఐ జి వెంకటేశ్వర్లులతోపాటు పలువురు పోలీసు అధికారులు పాల్గొన్నారు.

షిల్లాంగ్‌లో ఈ రోజు జరిగిన అస్సాం రైఫిల్స్ 188వ రైజింగ్ డే వేడుకలో ప్రసంగించిన డోనెర్, సంస్కృతి, పర్యాటక శాఖ మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి

న్యూఢిల్లీ, మార్చి 25:ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి (డోనెర్), సంస్కృతి, పర్యాటక శాఖ మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి ఈరోజు షిల్లాంగ్‌లో జరిగిన అస్సాం రైఫిల్స్ 188వ రైజింగ్ డే వేడుకకు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. అస్సాం రైఫిల్స్‌కు 1835 నుండి అసమానమైన శౌర్య వారసత్వం కలిగి ఉందని, అత్యధిక సంఖ్యలో శౌర్య పురస్కారాలను అందించిన ఘనత కూడా ఉందని శ్రీ కిషన్ రెడ్డి అన్నారు. విధి నిర్వహణలో ధైర్యవంతులైన బలగాల అత్యున్నత త్యాగం ద్వారా ఈ ప్రత్యేకత సాధ్యమైందని ఆయన అన్నారు.

ఎర్రకోట నుండి భారత ప్రధాని తన ప్రసంగంలో "అమృత్ కాల్" ఆలోచనను దేశానికీ అందించారని, దేశం పురోగతి రోడ్ మ్యాప్‌ను ప్రకాశవంతం చేశారని మంత్రి అన్నారు. ఈ అమృత్‌కాల్‌లో ఈశాన్య ప్రాంతాన్ని భారతదేశ గ్రోత్ ఇంజన్‌గా ఏర్పాటు చేయాలనేది గౌరవనీయులైన ప్రధానమంత్రి విజన్ అని ఆయన అన్నారు. ఈ దృక్పథానికి అనుగుణంగా, ఈశాన్య ప్రాంతంలో కొత్త శకం ప్రారంభమైందని, మౌలిక సదుపాయాలు, కనెక్టివిటీ, శాంతి, స్థిరత్వం ఇలా అన్నిటా అభివృద్ధి వేగంగా చెందిందని ఆయన అన్నారు. 8000 మందికి పైగా సాయుధ సిబ్బంది లొంగిపోయి ప్రధాన స్రవంతిలో చేరారని, ప్రధానమంత్రి నాయకత్వంలో అనేక శాంతి ఒప్పందాలు జరిగాయని మంత్రి తెలిపారు.

ఈ ప్రాంతంలో ప్రభుత్వం సాధించిన వివిధ విజయాలను శ్రీ కిషన్‌రెడ్డి వివరించారు. ఈ ప్రాంతంలో అభివృద్ధి నిరాటంకంగా కొనసాగేందుకు గత 9 ఏళ్లలో 5 లక్షల కోట్లకు పైగా ఖర్చు చేశామని, 17 కొత్త విమానాశ్రయాలు, 1.05 లక్షల విలువైన రోడ్డు ప్రాజెక్టులు, రూ. 77,930 కోట్లతో కొనసాగుతున్న రైలు ప్రాజెక్టులు వంటి అనేక మెగా కనెక్టివిటీ ప్రాజెక్టులు వేగవంతంగా సాగుతున్నాయని ఆయన అన్నారు. నేడు ఈశాన్యంలో ప్రతి రంగం ప్రజలకు వృద్ధికి అనేక అవకాశాలను తెరిచేందుకు వేగవంతం చేస్తోందని తెలిపారు.

ఈశాన్య ప్రాంతానికి ఈ కొత్త నమూనాను సాధించడంలో అస్సాం రైఫిల్స్‌కు ప్రధాన పాత్ర ఉందని ఆయన అన్నారు. ఈ శాంతి యుగం వల్ల ఈశాన్య ప్రాంతం నిజమైన సామర్థ్యాన్ని మనం గ్రహించగలిగామని తెలిపారు. ఈశాన్య రాష్ట్రాలలో జరుగుతున్న వివిధ జి20 శిఖరాగ్ర సమావేశాల సదస్సుల సందర్భంగా మనం ఇప్పుడు వివిధ రంగాలలో మన బలాన్ని ప్రపంచ సమాజానికి నమ్మకంగా ప్రదర్శించగలమని ఆయన అన్నారు. ఈ ప్రాంతం అంతటా జరుగుతున్న ఈ ఉ20 సమావేశాలు అష్టలక్ష్మి రాష్ట్రాలను భారతదేశ వృద్ధి కేంద్రాలుగా నిలబెట్టడంలో సహాయపడతాయని కూడా ఆయన అన్నారు.

పత్తు నిర్వహణ కార్యకలాపాల సమయంలో దళం చేసిన కృషిని కూడా మంత్రి ప్రశంసించారు. అటువంటి సమయాల్లో వారి అరుదైన శక్తి ప్రదర్శన, ఉమ్మడి సంఘటిత శక్తి కారణంగా దళం ఎన్ డి ఆర్ ఎఫ్ యూనిట్‌గా సేవలను పొందామని ఆయన ప్రశంసించారు. శ్రీ జి. కిషన్ రెడ్డి ఈ ప్రాంతంలో డ్రగ్ ట్రాఫికింగ్, ఇతర నిషిద్ధ వస్తువుల అక్రమ రవాణాను ఎదుర్కోవడానికి అస్సాం రైఫిల్ చేస్తున్న కృషిని అభినందించారు.

శ్రీ జి. కిషన్ రెడ్డి దళంలోని రైఫిల్ మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ భారతదేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా శాంతి పరిరక్షక దళాలలో భారతదేశ నారీ శక్తికి ఈ మహిళా దళాలు ప్రతీకగా నిలిచాయని, వారి సేవలను కొనియాడారు. అస్సాం రైఫిల్స్ అనేక సందర్భాల్లో ఇంకా ముందుకు దూసుకుపోయిందని అన్నారు. వైద్య శిబిరాలు, మహిళా సాధికారత పథకాలు, జాతీయ సమైక్యత పర్యటనలు మొదలైన వివిధ పౌర కార్యాచరణ ప్రాజెక్టులలో ఉత్సాహంగా పాల్గొన్నాయని ఆయన అన్నారు. .

ఈ ప్రాంతంలో భద్రత మరియు స్థిరత్వం కోసం అంకితభావం, అభిరుచి, త్యాగం కోసం ఈ దళాన్ని 'ఈశాన్య ప్రాంతంలోని సెంటినెల్స్', 'హిల్ పీపుల్స్ స్నేహితులు' అని పిలుస్తారు.

వంటనూనెల కోసం దిగుమతులపై ఆధారపడడం తగ్గింపు

న్యూఢిల్లీ, మార్చి 25:భారత ప్రభుత్వం 2018-19 నుంచి వంట నూనెల అందుబాటును పెంచేందుకు, నూనె గింజల ఉత్పత్తిని, ఉత్పాదకతను పెంచడం ద్వారా దిగుమతి భారాన్ని తగ్గించేందుకు జాతీయ ఆహార భద్రత మిషన్ - నూనె గింజలు (ఎన్ఎఫ్ఎస్ఎం- ఒఎస్)ను అమలు చేస్తోంది. దేశంలో వేరుశనగ, సోయాబీన్, ఆవ జాతి గింజలు, ఆవ, పొద్దుతిరుగుడు పువ్వు, కుసుమలు, నువ్వులు, ఆవిసెలు, నిగర్, ఆముదం విత్తనాల ఉత్పాదకతను, పామ్ ఆయిల్, చెట్ల నుంచి వచ్చే నూనె విత్తనాలు (ఆలివ్, మహువా, కోకుమ్, అడవి నేరేడు, వేప, జజోబా, కరంజ, సిమరోబా, తుంగ్, చెవురా, అవి ఆముదం) పెంపకానికి విస్తీర్ణాన్ని పెంచుతోంది. ఈ పథకంలో మూడు ఉప మిషన్లు ఉన్నాయి, అవి, ఎన్ఎఫ్ఎస్ఎం- నూనెగింజలు, ఎన్ఎఫ్ఎస్ఎం- పామాయిల్, ఎన్ఎఫ్ఎస్ఎం- చెట్ల నుంచి వచ్చే నూనెవిత్తనాలు.

అవేకాకుండా, 2021-22వ సంవత్సరంలో, కేంద్ర ప్రాయోజిత పథకమైన నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్ - ఆయిల్ పామ్ (ఎన్ఎంఇఒ-ఒపి- వంట నూనె-పామాయిల్‌పై జాతీయ మిషన్)ను పామాయిల్ పెంపకాన్ని ప్రోత్సహించేందుకు ప్రారంభించింది. తద్వారా, వంట నూనెలలో దేశాన్ని ఆత్మనిర్భర్‌గా మార్చడమే కాకుండా, ఈశాన్య రాష్ట్రాలు, అండమాన్ & నికోబార్‌లలో పామాయిల్ పెంపక విస్తీర్ణాన్ని 2025-26 నాటికి 3.70 లక్షల హెక్టేర్ల నుంచి 10.00 లక్షల హెక్టేర్లకు పెంచేందుకు ప్రత్యేక శ్రద్ధ పెడుతోంది. ఈ పథకాన్ని 2022-23లో 15 రాష్ట్రాలు/ కేంద్రపాలిత ప్రాంతాలు అమలు చేస్తున్నాయి.

జాతీయ ఆహార భద్రతా మిషన్-నూనె గింజలు (ఎన్ఎఫ్ఎస్ఎం-ఒఎస్) కింద భారత ప్రభుత్వం కొన్ని ప్రత్యేక కార్యక్రమాలను అమలు చేస్తోంది. అవి - ఆవజాతి ఉఆవాల అధిక దిగుబడి రకాల విత్తనాల పంపిణీకి, హైబ్రిడ్ ఆవ విత్తనాల పంపిణీ కార్యక్రమం, రాపిడ్ సోయాబీన్ సీడ్ మల్టిప్లికేషన్ ప్లాన్ (3ఎస్1వై - వేగంగా వృద్ధి అయ్యే సోయా విత్తనాల ప్రణాళిక), దేశంలో మూడేళ్ళ పాటు 2022-23 నుంచి 2024- 25 వరకు హైబ్రిడ్ విత్తనాల ఉత్పత్తి ఉ ప్రదర్శన ద్వారా పొద్దుతిరుగుడు పువ్వు సాగు ఉత్పత్తిని, విస్తీర్ణాన్ని పెంచేందుకు ప్రత్యేక ప్రాజెక్టును అమలు చేస్తున్నారు. అదనంగా, 2022-23లో వరి బీళ్ళలో పొద్దుతిరుగుడు పువ్వుసాగు విస్తీర్ణాన్ని పెంచేందుకు వార్షిక కార్యాచరణ ప్రణాళికను ప్రభుత్వం ఆమోదించింది.

జాతీయ ఆహార భద్రతా మిషన్ (ఎన్ఎఫ్ఎస్ఎం)- నూనెగింజలను 2017-18 నుంచి భారత ప్రభుత్వం గుజరాత్ సహా 28 రాష్ట్రాలు/ కేంద్రపాలిత ప్రాంతాలలో అమలు చేస్తోంది. కాగా, గుజరాత్‌లోని 33 జిల్లాలకు తోడ్పాటును అందిస్తున్నారు.

సమాచార ఆధారిత గుర్తింపు, పారదర్శకత విధానంతో భారతదేశ రవాణా రంగాన్ని సులభతరం చేస్తున్న యులిప్

న్యూఢిల్లీ, మార్చి 25:జాతీయ రవాణా విధానం (ఎన్ ఎల్ పి)లో భాగంగా యూనిఫైడ్ లాజిస్టిక్స్ ఇంటర్ఫేస్ ప్లాట్ ఫామ్ (యులిప్)ను 2022 సెప్టెంబర్ 17న ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రారంభించారు.సమాచార ఆధారిత గుర్తింపు, పారదర్శకత విధానంతో పనిచేసే యులిప్ సమాచారాన్ని వేగవంతంగా, సులభతరంగా పారదర్శక విధానంలో అందించడానికి ఒక ప్రత్యేక పోర్టల్ ను కలిగి ఉంది. దీనివల్ల భారత రవాణా రంగానికి ప్రయోజనం కలుగుతుంది. "ప్టబిబిజూబ://లిలిలి.ణనీబీశ్రీతిజూ.తిని" ద్వారా పోర్టల్ ని వినియోగించవచ్చు. ప్రారంభించిన నాటి నుంచి యులిప్ కు పరిశ్రమ వర్గాల నుంచి సానుకూల స్పందన లభిస్తోంది. ప్రారంభించిన 6 నెలల్లోనే 400కు పైగా సంస్థలు యులిప్ లో నమోదు అయ్యాయి. సమాచార వివరాలు పొందడానికి ఇప్పటికే 68 సంస్థలు యులిప్ తో నాన్ డిస్ క్లోజర్ అగ్రిమెంట్స్ (ఎన్డిఎ) కుదుర్చుకున్నాయి. యులిప్, ఏపీఐల మధ్య అనుసంధానం చేసి తమ తుది వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడానికి పరిశ్రమ వర్గాలు 30 కి పైగా యాప్ లను అభివృద్ధి చేశాయి. ఆరు నెలల తక్కువ వ్యవధిలో 6.5 కోట్ల ఏపీఐ అంశాలను యులిప్ పరిశీలించి నిర్ణయం తీసుకుంది. యులిప్ తో కలిసి పనిచేయడానికి సేవారంగంలో ఇప్పటికే పనిచేస్తున్న సంస్థలతో పాటు అంకుర సంస్థలు ముందుకు వస్తున్నాయి.

డీపీఐఐటీ లాజిస్టిక్స్ విభాగం ప్రత్యేక కార్యదర్శి, ఎన్ఐసీడీసీ సీఈవో, ఎండీ, ఎన్ఎల్ డీఎస్ఎల్ చైర్మన్ సుమితా దావ్రా యులిప్ సాధించిన పురోగతి, భవిష్యత్తు ప్రణాళిక వివరించారు. ' పారదర్శకంగా సమర్థంగా పనిచేస్తున్న యులిప్ వల్ల రవాణా ఖర్చు తగ్గుతుంది. భారత రవాణా రంగం అభివృద్ధికి వినూత్న నూతన విధానాల ద్వారా సహకారం అందిస్తుంది. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ రూపొందించిన గతిశక్తి లక్ష్యాలను సాధించడానికి జాతీయ రవాణా విధానం సహకరిస్తుంది' అని సుమితా దావ్రా అన్నారు. బొగ్గు, సిమెంట్, ఎరువులు, ఆహారధాన్యాల లాంటి రంగాల అవసరాలపై యులిప్ దృష్టి సారిస్తుందన్నారు.

మారుతి సుజుకీ, డీహెచ్ ఎల్, సేఫ్ ఎక్స్ ప్రెస్, అల్ట్రాటెక్, టీసీఐఎల్, జిందాల్ స్టెయిన్ లెస్, టాటా స్టీల్, యస్ బ్యాంక్, బాష్, టోటల్ గ్రూప్ వంటి ప్రముఖ సంస్థలు యులిప్ తో కలిసి పనిచేస్తున్నాయని సుమితా దావ్రా వివరించారు.

నిర్వహణవరంగా వివిధ కార్యకలాపాలు, ప్రక్రియల కోసం సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్న పరిశ్రమలు యులిప్ అందిస్తున్న సమాచారంతో సాంకేతిక పరిజ్ఞానం వినియోగం మరింత పెరిగేందుకు సహకరించే పరిష్కార మార్గాలు/ యాప్ లను అభివృద్ధి చేస్తున్నాయి. ఉదాహరణకు ప్రముఖ సిమెంట్ ఉత్పత్తిదారు అయిన అల్ట్రాటెక్ సిమెంట్ తన ఉత్పత్తులను భారతదేశం అంతటా సరఫరా చేయడానికి ప్రతిరోజు పదుల సంఖ్యలో రవాణా వాహనాలు ఉపయోగిస్తుంది. ఈ వాహనాలను ఇతర రవాణా సంస్థలు సమకూరుస్తున్నాయి. యులిప్ సేవలు ఉపయోగిస్తున్న అల్ట్రాటెక్ సిమెంట్ అన్ని రవాణా వాహనాల వాస్తవ పరిస్థితిని సులువుగా గుర్తించడానికి వీలు కలుగుతుంది. అదేవిధంగా రవాణా సంబంధిత టెక్నాలజీ సర్వీస్ ప్రొవైడర్ అయిన ఇంటుజిన్ జిపిఎస్ పరికరం లేదా సమ్మతి అందుబాటులో లేని చోట రోడ్డు రవాణా కోసం యులిప్ అభివృద్ధి చేసిన ఫాస్టాగ్ ఎపిఐని సాధనంగా ఉపయోగిస్తోంది .యులిప్ అభివృద్ధి చేసిన రైల్వేస్ కార్గో ట్రాకింగ్ ఎపిఐని ఉపయోగించడం ద్వారా రైళ్లల్లో రవాణా అవుతున్న సరుకుల వివరాలను రవాణా ప్రారంభమై గమ్య స్థానం చేరేవరకు గుర్తించడానికి ప్రణాళిక సాధనాన్ని కూడా అభివృద్ధి చేసింది.

ప్రముఖ బ్యాంకింగ్ సంస్థల్లో ఒకటైన యెస్ బ్యాంక్ ఐఈసీ కోడ్ ధ్రువీకరణ, కార్గో వాస్తవ కదలికల ధృవీకరణ వంటి బ్యాక్ ఎండ్ రిస్క్ మేనేజ్మెంట్ కార్యకలాపాల కోసం యూలివ్ ఏపీఐ సేవలు ఉపయోగిస్తోంది.లింకిట్ అనే స్టార్టప్ తయారీ సంస్థల గేట్, యార్డ్ ఆటోమేషన్ కోసం సమాచారాన్ని వినూత్నంగా ఉపయోగిస్తోంది. డిజిలాకర్ వ్యవస్థ సహకారంతో యులిప్ రూపొందించిన ఇకైవైసి ద్వారా ఖాతాదారుల అధికారిక పత్రాలను టిసిఐఎల్ ఎలక్ట్రానిక్ విధానంలో పరిశీలిస్తోంది. ఈ విధానం వల్ల మానవ వనరుల వినియోగం తో పాటు సమయం, ఖర్చు తగ్గుతాయి.

రవాణా రంగంలో బీమా సంబంధిత అంశాలు పరిస్కరిస్తున్న కార్గో శక్తి క్లెయిమ్ ల పరిష్కారానికి యులిప్ అందిస్తున్న సమాచారాన్ని డిజిటల్ సాక్ష్యంగా ఉపయోగిస్తోంది. దీనివల్ల సంస్థ అనేక పత్రాలను రూపొందించే శ్రమ నుంచి బయటపడింది.

వివిధ మంత్రిత్వ శాఖల వద్ద లభ్యమయ్యే రవాణా, ఇతర వనరులకు సంబంధించిన సమాచారాన్ని పరిశ్రమలకు యులిప్ సురక్షితంగా అందిస్తోంది. సంబంధిత వర్గాల వినియోగం కోసం ప్రస్తుతం ఏడు మంత్రిత్వ శాఖలకు చెందిన 33 వ్యవస్థలు 106 ఎపిఐల ద్వారా 1600 కి పైగా డేటా ఫీల్డ్ లను భాగస్వాముల ఉపయోగం కోసం అనుసంధానం చేశాయి. . పోర్టల్ లో నమోదు అయ్యేలా పరిశ్రమ వర్గాలకు సహకరించడానికి ప్రత్యేక సహాయక బృందం 24 గంటలు పనిచేస్తోంది. రిజిస్ట్రేషన్ తరువాత వినియోగదారులు తమ అవసరాల వివరాలు సమర్పించాల్సి ఉంటుంది. అభ్యర్థించిన సమాచారాన్ని ఏ విధంగా ఉపయోగిస్తారు అన్న అంశాన్ని పరిశీలించిన తర్వాత యూలిప్ తుది నిర్ణయం తీసుకుంటుంది.

ఏపీఐ ఆధారిత ఇంటిగ్రేషన్ కలిగి ఉన్న యూలివ్ వినియోగదారులు మల్టీ మోడల్ ట్రాక్ అండ్ ట్రేస్, పీపుల్ అండ్ వెహికల్ అథెంటికేషన్, డాక్యుమెంట్ డిజిటలైజేషన్, యార్డులు మరియు గేట్ల వద్ద ప్రాసెస్ ఆటోమేషన్, డిస్కవరీ సర్వీసెస్ వంటి వివిధ కార్యకలాపాలు మరియు సేవల కోసం డేటాను ఉపయోగించుకోవచ్చు. దీనివల్ల రవాణా రంగంలో నిర్వహణ వ్యయాన్ని తగ్గించడానికి, సమయాన్ని ఆదా చేయడానికి సహకరిస్తుంది.

ప్రతి ఒక్కరు సిపిఆర్‌పై అవగాహన కలిగి ఉండాలి:మంత్రి పువ్వాడ

ఖమ్మం,మార్చి 25: (నేటినిజం ప్రతినిధి): ఆకస్మికంగా గుండెపోటుతో చనిపోతున్నవారిని సిపిఆర్ నిర్వహించడం ద్వారా రక్షించవచ్చని ఆ దిశగా ప్రతి ఒక్కరు సిపిఆర్ పై అవగాహన కలిగి ఉండాలని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. శనివారం ఐడిఓసి లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సీపీఆర్ అవగాహన కార్యక్రమంలో మంత్రి పాల్గొని, స్వయంగా సీపీఆర్ ప్రక్రియ ఏలా చేపట్టాలో చూపి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, జీవనశైలి ఆహారపు అలవాట్లు మారడంతో ప్రపంచవ్యాప్తంగా సడన్ కార్డియాక్ అరెస్టులు, ఆకస్మిక గుండెపోటులు పెరిగాయని, గుండెపోటుకు గురైన వారికి వెంటనే కారియో పల్మనరీ రీససిటేషన్ (సిపిఆర్) చేయగలిగితే ప్రాణాపాయం తప్పే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. కరోనా తరువాత చిన్న వయసు వారికి కూడా గుండెపోటు వస్తున్నాయని, గుండెపోటు వచ్చిన వారికి వైద్యుని కొరకు వేచి చూడకుండా వెంటనే సిపిఆర్ నిర్వహించడం ద్వారా మరణాలు తగ్గించవచ్చని అన్నారు. ప్రాణానికి మించి ఏది లేదని, మన చుట్టుప్రక్కల వారు ఆకస్మికంగా గుండెపోటుతో కుప్పకూలిపోతే వెంటనే 108 అంబులెన్స్ కు సమాచారమిస్తూ, వాహనం వచ్చే వరకు సీపీఆర్ చేస్తూ, ఊపిరి అందిస్తే ఒక నిండు ప్రాణాన్ని కాపాడొచ్చని అన్నారు.

ఈ దిశగా శిక్షణ పొందిన ట్రైనర్లతో శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, వారు తిరిగి ఇతరులకు శిక్షణ ఇస్తారని అన్నారు. ఆకస్మికంగా కుప్పకూలిన వ్యక్తిని పలకరించి, నాడి, ఊపిరి తీసుకుంటున్నారో పరిశీలించాలని, సీపీఆర్ ఎవరికి చేయాలో మంత్రి అవగాహన కల్పించారు. సిపిఆర్ నిర్వహించే ముందు ఆ వ్యక్తి నిజంగా గుండెపోటుకు గురయ్యారా లేదా అని గుర్తించాలని సూచించారు. ఇటీవల హైదరాబాద్ లో ట్రాఫిక్ కానిస్టేబుల్ సిపిఆర్ నిర్వహించడం ద్వారా ఒక వ్యక్తి ప్రాణాలను కాపాడారని, ఆ స్ఫూర్తితో ఫ్రంట్ లైనర్స్ కు శిక్షణ ఇవ్వడం ద్వారా కొందరి ప్రాణాలైనా కాపాడవచ్చనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని అన్నారు. కార్యక్రమంలో సీపీఆర్ దశలపై కమిషనర్, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖచే రూపొందించిన పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజ్, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, డీసీఎంఎస్ చైర్మన్ రాయల శేషగిరిరావు, అదనపు కలెక్టర్లు స్నేహలత మొగిలి, ఎన్. మధుసూదన్, జెడ్పి సిఇఒ అప్పారావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా. బి. మాలతి, జిల్లా అధికారులు, వైద్యాధికారులు, జెడ్పిటిసిలు, సర్పంచులు, ఎంపిటిసిలు, తదితరులు పాల్గొన్నారు.

ఆహార భద్రత & ఇతర సమస్యలపై ఐ2యూ2 కూటమి నేతల సమావేశం

న్యూఢిల్లీ

న్యాయ వ్యవస్థ, కేంద్రం మధ్య ఘర్షణ..

-ప్రజాస్వామ్యంలో భేదాభిప్రాయాలు అనివార్యం
-తోసిపుచ్చిన న్యాయ శాఖ మంత్రి కిరణ్ రిజిజు

చెన్నై,మార్చ్ 25 (ఎక్స్ ప్రెస్ న్యూస్); : కేంద్ర ప్రభుత్వం, న్యాయ వ్యవస్థ మధ్య ఘర్షణ జరుగుతోందనే వార్తలను కేంద్ర న్యాయ శాఖ మంత్రి కిరణ్ రిజిజుతోసిపుచ్చారు. ప్రజాస్వామ్యంలో భేదాభిప్రాయాలు అనివార్యమని, వాటిని ముఖాముఖి ఘర్షణగా భావించకూడదని చెప్పారు. తమిళనాడులోని మయిలదుత్తురాయ్‌లో చీఫ్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ కోర్టును శనివారం ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ ,తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ మద్రాస్ హైకోర్టు యాక్టింగ్ చీఫ్ జస్టిస్ టీ రాజా (మధురై) పాల్గొన్నారు.

కిరణ్ రిజిజు మాట్లాడుతూ, తమకు భేధాభిప్రాయాలు ఉన్నాయన్నారు. అయితే దీని భావం ముఖాముఖి ఘర్షణ అని కాదని చెప్పారు. దీనివల్ల ప్రపంచానికి తప్పుడు సందేశం వెళ్తుందన్నారు. దేశంలోని వివిధ వ్యవస్థల మధ్య సమస్య ఏదీ లేదని స్పష్టంగా చెప్పాలని అనుకుంటున్నానని చెప్పారు. పటిష్టమైన ప్రజాస్వామిక కార్యకలాపాల సంకేతాలు ఉన్నాయని, అలా ఉండటం సంక్షోభం కాదని వివరించారు.

ప్రభుత్వం-సుప్రీంకోర్టు మధ్య, చట్టసభలు-న్యాయ వ్యవస్థ మధ్య విభేదాలు ఉన్నాయని కొన్ని మీడియా కథనాలు చెప్తుండటాన్ని ప్రస్తావించారు. మనం ప్రజాస్వామ్యంలో ఉన్నామని అర్థం చేసుకోవాలన్నారు. చూసే తీరు, దృక్పథంలో కొంత వరకు తేడాలు ఉండవచ్చునన్నారు. అయితే పరస్పర ఘర్షణ వైఖరులు ఉండకూడదన్నారు. ఇది ముఖాముఖి సంఘర్షణ అనేది దీని భావం కాదన్నారు. ప్రపంచంలో మనది అతి పెద్ద ప్రజాస్వామిక దేశమని తెలిపారు. న్యాయ వ్యవస్థ స్వతంత్రంగా వ్యవహరించడాన్ని కేంద్ర ప్రభుత్వం సమర్థిస్తుందన్నారు. ధర్మాసనం, న్యాయవాదుల సభ (బార్) ఒకే నాణేనికి బొమ్మ, బొరుసు అని చెప్పారు. న్యాయస్థానాల సముదాయం ముక్కలుకాని రీతిలో ఇవి కలిసికట్టుగా పని చేయాలని తెలిపారు. ఒకటి లేనిదే మరొకటి ఉండదన్నారు. కోర్టులో సరైన గౌరవ, మర్యాదలు, ప్రోత్సాహకర వాతావరణం ఉండాలన్నారు.కేంద్ర ప్రభుత్వం గత ఏడాది తమిళనాడులోని జిల్లా, ఇతర న్యాయస్థానాలకు రూ.9,000 కోట్లు కేటాయించిందన్నారు. ఈ నిధులను ఖర్చు చేయాలని తన మంత్రిత్వ శాఖ గట్టిగా కోరుతోందన్నారు. ఈ నిధులను ఖర్చు చేస్తే మరిన్ని నిధులు కోరడానికి వీలవుతుందన్నారు.

సమీప భవిష్యత్తులో న్యాయ వ్యవస్థ పూర్తిగా కాగితం రహితంగా మారాలని ప్రభుత్వం కోరుకుంటోందన్నారు. టెక్నాలజీని ఉపయోగించుకుంటూ ప్రతి పనినీ చేయవచ్చునన్నారు. సాక్ష్యాధారాల కోసం జడ్జిలు వాయిదాలు వేయవలసిన అవసరం లేకుండా చేయవచ్చునన్నారు. పెండింగ్ కేసుల భారం తగ్గడానికి ఓ పరిష్కారాన్ని కనుగొనేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు.

మాజీ సైనికుల సంక్షేమ శాఖ, రక్షణ మంత్రిత్వ శాఖలతో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్న - ఆయుష్ మంత్రిత్వ శాఖ

న్యూఢిల్లీ, మార్చి 25:ఈ.సి.హెచ్.ఎస్. పాలిక్లినిక్స్ లో ఆయుర్వేదాన్ని ఐదేళ్ల కాలానికి ఓ.పి.డి. సేవగా ఏకీకృతం చేయడానికి అవగాహన ఒప్పందం పై ఆయుష్ మంత్రిత్వ శాఖ, మాజీ సైనికుల సంక్షేమ శాఖ/ఈ.సి.హెచ్.ఎస్., రక్షణ మంత్రిత్వ శాఖ (ఈ.సి.హెచ్.ఎస్./డి.ఓ.ఈ.ఎన్.డబ్ల్యూ) ఈ రోజు సంతకం చేశాయి.

అంబాలా, మైసూర్, రాంచీ, నాగ్‌పూర్, భోపాల్, భువనేశ్వర్, చెన్నై, మీరట్, దానాపూర్, అలెప్పి (అలప్పుజా) లలోని 10 పాలీక్లినిక్ లలో వీటిని ఏర్పాటు చేస్తారు. ఆయుర్వేద కేంద్రాలు ఇప్పటికే 37 కంటోన్మెంట్ ఆసుపత్రులు, ఏ.ఎఫ్.ఎం.సి. కి చెందిన 12 మిలిటరీ ఆసుపత్రులలో ఉండగా, ఏ.హెచ్. ఆర్.డఆర్., ఏ.ఎఫ్. ఆసుపత్రి, హిందాన్ లతో పాటు, ఐదు ఈ.సి.హెచ్.ఎస్. పాలీక్లినిక్ లలో ఆయుర్వేద ఓ.పి.డి. లు ఉన్నాయి.

ఆయుష్ మంత్రిత్వ శాఖ ప్రత్యేక కార్యదర్శి శ్రీ ప్రమోద్ కుమార్ పాథక్, డైరెక్టర్ (మెడికల్) కల్నల్ ఏ.సి. నిశీల్ తో పాటు, ఆయుష్ మంత్రిత్వ శాఖకు చెందిన ఇతర అధికారుల సమక్షంలో ఈ ఎం.ఓ.యూ. పై ఆయుష్ మంత్రిత్వ శాఖ తరపున ఆయుష్ మంత్రిత్వ శాఖ సలహాదారు (ఆయుర్వేదం) డాక్టర్ మనోజ్ నేసరి, ఈ.సి.హెచ్.ఎస్. కు చెందిన బ్రిగేడియర్ జితేంద్ర సింగ్, మాజీ సైనికోద్యోగుల కాంట్రిబ్యూటరీ ఆరోగ్య పథకం మేనేజింగ్ డైరెక్టర్ మేజర్ జనరల్ ఎన్.ఆర్. ఇందుర్కర్ సంతకం చేశారు.

ఈ ఎం.ఓ.యూ. ప్రకారం భారతదేశంలోని వివిధ ప్రాంతాలలో 10 ఈ.సి.హెచ్.ఎస్. పాలిక్లినిక్ / డిస్పెన్సరీల్లో ఈ.సి.హెచ్.ఎస్. సభ్యులందరికీ స్వచ్ఛందంగా ఆయుర్వేద ఓ.పి.డి. సేవలు అందుబాటులోకి తీసుకురావడం జరిగింది. మంత్రిత్వ శాఖ ఎప్పటికప్పుడు సాంకేతిక మార్గదర్శకాలను అందిస్తుంది, వారి అవసరాల మేరకు ఆయుర్వేద వైద్యులు, ఫార్మసిస్ట్‌ల జాబితాను కూడా అందుబాటులో ఉంచుతుంది. అదేవిధంగా, అవసరమైన ఆయుర్వేద ఔషధాల జాబితాను, అవసరమైన ఇతర సాంకేతిక మద్దతును కూడా అందజేస్తుంది.

కాగా, రక్షణ మంత్రిత్వ శాఖకు చెందిన మాజీ సైనికోద్యోగుల సంక్షేమ శాఖ / ఈ.సి.హెచ్.ఎస్., సంబంధిత పాలిక్లినిక్ లలో తగిన ప్రదేశంలో అవసరమైన మౌలిక సదుపాయాలను (గదులు/ఫర్నీచర్/ఇతర సౌకర్యాలు) అందించడంతో పాటు, ఆయుర్వేద నిపుణులు, ఆయుర్వేద జనరల్ డ్యూటీ మెడికల్ ఆఫీసర్లు, పారామెడికల్ సిబ్బందిని కాంట్రాక్టు పద్ధతిలో నియమిస్తుంది.

బఅదేవిధంగా, దైనందిన అవసరాల కోసం అనుబంధ సిబ్బంది (పరిపాలన, క్లరికల్, మల్టీ-టాస్కింగ్ సిబ్బంది) ని కూడా నియమిస్తుంది.

ఎం.ఓ.యూ. ప్రకారం ఓ.పి.డి.ల ఏర్పాటు ప్రతిపాదనను ముందుకు తీసుకెళ్లేందుకు ఆయుష్ మంత్రిత్వ శాఖ, మాజీ సైనికుల సంక్షేమం / ఈ,సి,హెచ్,ఎస్, రక్షణ మంత్రిత్వ శాఖ ప్రతినిధులతో కూడిన జాయింట్ వర్కింగ్ గ్రూప్ (జె.డబ్ల్యూ.జి) ని ఏర్పాటు చేసేందుకు రెండు మంత్రిత్వ శాఖలు అంగీకరించాయి.

రక్షణ మంత్రిత్వ శాఖలోని వివిధ సంస్థల్లో ఆయుష్ ఆరోగ్య సేవలు అందించడంతో, ఆయుష్ మంత్రిత్వ శాఖ, రక్షణ మంత్రిత్వ శాఖ తమ అనుబంధాన్ని బలోపేతం చేశాయి. 2019 అవగాహన ఒప్పందం ద్వారా, ఏ.హెచ్. ఆర్.డఆర్. ఏ.ఎఫ్. ఆసుపత్రి హిందాన్ తో పాటు ఐదు (05) ఈ.సి.హెచ్.ఎస్. పాలిక్లినిక్ ల సాయుధ దళాల వైద్య సేవల సౌకర్యాలలో ఆయుర్వేద ఓ.పి.డి. ప్రారంభించడం జరిగింది. ఆ తరువాత 2022 లో, 37 కంటోన్మెంట్ ఆసుపత్రులతో పాటు, సాయుధ దళాల వైద్య సేవల (ఏ.ఎఫ్.ఎం.ఎస్) కు చెందిన 12 మిలిటరీ ఆసుపత్రుల్లో ఆయుర్వేద కేంద్రాలను ప్రారంభించడం కోసం రెండు అవగాహన ఒప్పందాలు కుదిరాయి.

ప్రధాన మంత్రి ఉజ్వల యోజన వినియోగదారులకు సబ్సిడీని ఆమోదించిన మంత్రివర్గం

న్యూఢిల్లీ, మార్చి 25:గౌరవనీయులైన ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ.. ప్రధాన్ మంత్రి ఉజ్వల యోజన (పిఎంయూవై) లబ్ధిదారులకు సంవత్సరానికి 12 రీఫిల్‌ల వరకు 14.2 కిలోల సిలిండర్‌పై రూ.200 సబ్సిడీని అందించడానికి ఆమోదం తెలిపింది. మార్చి 1, 2023 నాటికి 9.59 కోట్ల మంది పిఎంయువై లబ్ధిదారులు ఉన్నారు.

2022-23 ఆర్థిక సంవత్సరానికి రూ.6,100 కోట్లు మరియు 2023-24కి రూ.7,680 కోట్లు అందించనున్నారు. సబ్సిడీని అర్హులైన లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమ చేస్తారు. పబ్లిక్ సెక్టార్ ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఐఓసీఎల్), భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (బిపిసిఎల్) మరియు హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (హెచ్‌పిసిఎల్)లు ఇప్పటికే ఈ సబ్సిడీని 22 మే, 2022 నుండి అందిస్తున్నాయి.

వివిధ భౌగోళిక రాజకీయ కారణాల వల్ల అంతర్జాతీయంగా ఎల్‌పిజీ ధరలు భారీగా పెరిగాయి. అధిక ఎల్‌పిజీ ధరల నుండి పిఎంయూవై లబ్ధిదారులను రక్షించడం అవసరం.

పిఎంయూవై వినియోగదారులకు లక్ష్య మద్దతు ఎల్‌పిజీ నిరంతర వినియోగం కోసం వారిని ప్రోత్సహిస్తుంది. పిఎంయూవై వినియోగదారుల మధ్య నిరంతర ఎల్‌పిజీ స్వీకరణ మరియు వినియోగాన్ని నిర్ధారించడం చాలా ముఖ్యం, తద్వారా వారు పూర్తిగా శుభ్రమైన వంట ఇంధనానికి మారవచ్చు. పిఎంయూవై వినియోగదారుల సగటు ఎల్‌పిజీ వినియోగం 2019-20లో 3.01 రీఫిల్స్ నుండి 2021-22లో 3.68కి 20 శాతం పెరిగింది. పిఎంయూవై లబ్ధిదారులందరూ ఈ లక్ష్య సబ్సిడీకి అర్హులు.

లిక్విఫైడ్ పెట్రోలియం గ్యాస్ (ఎల్‌పిజీ) స్వచ్ఛమైన వంట ఇంధనం. దీన్ని గ్రామీణ మరియు నిరుపేద పేద కుటుంబాలకు అందుబాటులో ఉండేలా చేయడానికి పేద కుటుంబాలకు చెందిన వయోజన మహిళలకు డిపాజిట్ లేని ఎల్‌పిజీ కనెక్షన్‌లను అందించడానికి ప్రభుత్వం మే 2016లో ప్రధాన మంత్రి ఉజ్వల యోజనను ప్రారంభించింది.

పర్యావరణ పరిరక్షణ, వన్యప్రాణుల సంరక్షణకు ప్రధాన మంత్రి ఇస్తున్న ప్రాధాన్యతలకు అనుగుణంగా ప్రాజెక్టు చీతా: శ్రీ భూపేందర్ యాదవ్

న్యూఢిల్లీ, మార్చి 25: ప్రాజెక్ట్ చీతా పై ఏర్పాటైన పార్లమెంట్ సంప్రదింపుల కమిటీ సమావేశం నిన్న కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల మంత్రి శ్రీ భూపేందర్ యాదవ్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో మాట్లాడిన మంత్రి పర్యావరణ పరిరక్షణ, వన్యప్రాణుల సంరక్షణకు ప్రధాన మంత్రి ఇస్తున్న ప్రాధాన్యతలకు అనుగుణంగా ప్రాజెక్టు చీతా రూపొంది అమలు జరుగుతున్నదని అన్నారు.

చీతాలను తిరిగి భారతదేశానికి తీసుకురావడానికి, కోల్పోయిన వైభవాన్ని పునరుద్ధరించడానికి చర్యలు తీసుకున్న కేంద్ర ప్రభుత్వానికి శ్రీ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. పర్యావరణ అభివృద్ధి, పర్యావరణహిత పర్యాటక రంగం అభివృద్ధి వల్ల స్థానికులకు జీవనోపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు.

ప్రాజెక్ట్ చీతాపై పార్లమెంట్ సంప్రదింపుల కమిటీ సవివరంగా చర్చించింది.

ఆఫ్రికా దేశాల నుంచి దేశానికి చీతాలను తరలించిన కేంద్ర ప్రభుత్వాన్ని సమావేశం ప్రశంసించింది.

అనంతరం పార్లమెంట్ సభ్యులు తమ నియోజకవర్గాల్లో అటవీ, వన్యప్రాణుల సమస్యలు, ప్రజలు, వన్యప్రాణుల సంరక్షణ కు సంబంధించిన అంశాలను ప్రస్తావించారు.

కమిటీ సభ్యులు అందించిన సూచనలకు ధన్యవాదాలు తెలిపిన శ్రీ యాదవ్, లేవనెత్తిన అన్ని సమస్యలను సరైన రీతిలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

వన్యప్రాణులు, పర్యావరణ పరిరక్షణకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు అన్ని వర్గాలు సహకరించాలని కోరారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం.. హనుమంత్ షిండే

నిజామాబాద్, మార్చి 25: కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం పరిధిలోని పిట్లం మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో జుక్కల్ ఎమ్మెల్యే హనుమాన్ షిండే, నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల సహకార బ్యాంకు అధ్యక్షులు పోచారం భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

రైతుల సంక్షేమ ధ్యేయంగా తెలంగాణలో పాలన కొనసాగుతుందని జుక్కల్ ఎమ్మెల్యే హనుమంత్ షిండే అన్నారు. పిట్లం ప్రాథమిక సహకార సంఘం నిర్మాణానికి రూ.30లక్షల నిధులు మంజూరయ్యాయన్నారు. భవన నిర్మాణ పనులకు ప్రజాప్రతినిధులు భూమిపూజ చేశారు.

బ్యాంక్ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. గత ఏడాది కేంద్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయమని చేతులెత్తేసినప్పటికీ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ధాన్యం కొనుగోలు చేసి రైతులకు అండగా నిలబడ్డారని గుర్తుచేశారు. దేశంలోనే ఏ రాష్ట్రం అమలు చేయనన్ని సంక్షేమ పథకాలు తెలంగాణ ప్రజలకు అందుతున్నాయని వివరించారు. రాబోయే రోజుల్లో దేశంలోనే కేసీఆర్ నాయకత్వంతో ప్రభుత్వం ఏర్పాటు కాబోతుందని బ్యాంక్ చైర్మన్ జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో విండో అధ్యక్షులు శబదం రెడ్డి, జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, నారాయణరెడ్డి, దేవేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఏప్రిల్ 3.4 తేదీలలో పార్లమెంట్ ముట్టడి

సూర్యాపేట మార్చ్ 25 (ఎక్స్ ప్రెస్ న్యూస్);పార్లమెంట్లో బీసీ బిల్లు పెట్టాలని డిమాండ్ చేస్తూ ఏప్రిల్ 3.4 తేదీలలో పార్లమెంట్ ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని శ్రీకృష్ణ యాదవ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ రామూర్తి యాదవ్ పిలుపునిచ్చారు.నేడిక్కడ మీడియా సమావేశం లో రామ్మూర్తి యాదవ్ మాట్లాడుతూ జనాభాలో సగానికి పైన ఉన్న బీసీలకు చట్టసభలలో రిజర్వేషన్లు లేకపోవడం వల్ల రాజ్యాధికారంలో వాటా దక్కటం లేదని ఆందోళన వ్యక్తం చేసారు. పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టి చట్టసభలలో 50 శాతం రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని జాతీయ అధ్యక్షులు ఎంపీ ఆర్ కృష్ణయ్య నాయకత్వంలో చలో ఢిల్లీ ఏప్రిల్ 3.4వ తేదీలలో పార్లమెంటు ముట్టడి సూర్యాపేట నుంచి అత్యధిక సంఖ్యలో బిసి లు పాల్గొనాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో ఓబీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటుచేసి బీసీలకు లక్ష కోట్ల బడ్జెట్ కేటాయించాలని, బీసీ కుల గణన చేయాలని, ఉద్యోగుల ప్రమోషన్ లో రిజర్వేషన్ కల్పించాలని ఏ వర్గాలకు లేని క్రిమిలేయర్ బీసీలకే ఎందుకని ప్రశ్నించారు. వెంటనే క్రిమిలేయర్ ఎత్తివేయాలని డిమాండ్ చేసారు. బీసీ సమస్యలు సాధించుకునే వరకు బిసిల ఉద్యమాలు ఆగదని హెచ్చరించారు.ఒక బిసి వర్గానికి చెందినా ప్రదాన మంత్రి ఉంది కుడా బిసిలకు న్యాయం జరుగక పోవడం సొచనీయమన్నారు.కేంద్రంలో బిజెపి ప్రభుత్వం బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించే విధంగా పార్లమెంట్లో బిల్లు పెట్టాలని కేంద్ర ప్రభుత్వం డిమాండ్ చేసారు. ఈ సమావేశం లో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బోల్క వెంకట్ యాదవ్,లక్ష్మన్ నేత, వీరబోయిన లింగయ్య, భారీ అశోకు, గుండాల సందీప్, తగుళ్ళ జనార్ధన్ బంటు సందీప్, సంపత్ గాలి, వికాసం రామారావు, నిరంజన్ ,రాజేష్, లింగస్వామి, సతీషు, వివిధ బీసీ సంఘాలు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు

కూసుమంచి పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన పోలీస్ కమిషనర్

ఖమ్మం,మార్చి 25: (నేటినిజం ప్రతినిధి): నేరాల నియంత్రణకు పోలీస్ గస్తీ మరింత ముమ్మరం చేయాలని పోలీస్ కమిషనర్ విష్ణు యస్.వారియర్ పోలీస్ అధికారులకు ఆదేశించారు.శనివారం కూసుమంచి పోలీస్ స్టేషన్ పోలీస్ కమిషనర్ సందర్శించి రికార్డులు తనిఖీ చేశారు.రిసెప్షన్ సిబ్బంది విధులు ఏవిధంగా నిర్వర్తిస్తున్నారో వివరాలు తెలుసుకున్నారు. రిసెప్షన్ రికార్డులను తనిఖీ చేశారు.పోలీస్ స్టేషన్ లో నిర్వహిస్తున్న ఫంక్షనల్ వర్టికల్స్ ను సమీక్షించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ..అత్యవసర సమయాలలో వేగంగా స్పందించి విధులకు హాజరైయ్యే విధంగా నిరంతరం సిద్ధంగా వుండాలన్నారు. 5ఎస్ అమలులో భాగంగా పోలీస్ స్టేషన్లలో స్టేషనరీ విభాగం పరిశుభ్రంగా వుంచాలని అదేవిధంగా అవసరమైన రికార్డులు,వస్తువుల క్రమపద్ధతిలో పెట్టడం, పరిసరాలలో సురక్షితమైన,ఆరోగ్యవంతమైన వాతావరణాన్ని ఏర్పాటు చేసుకొవాలన్నారు.

అప్పగించిన భాద్యతలను సక్రమంగా నిర్వహించాలని అన్నారు.స్టేషన్ హౌస్ మేనేజ్‌మెంట్,పోలీస్ స్టేషన్ నిర్వహణ, యూనిఫాం మరియు రెగ్యులర్ రోల్ కాల్ మరియు వీక్లీ పరేడ్ గురించి సిబ్బంది అధికారులు విధిగా అమలు చేయాలని సూచించారు.పెట్రో కార్ సిబ్బంది ఏవిధమైన విధులు నిర్వహిస్తున్నారు. బీట్ డ్యూటీ సిబ్బంది ట్యాబ్ ద్వారా క్రైమ్ ప్రో ఏరియాను ఏవిధంగా గుర్తిస్తున్నారు.జియో ట్యాగ్ ద్వారా పాత నేరస్థుల నివాసాలను కదలికలను ఏవిధంగా గుర్తిస్తున్నారో ట్యాబ్ ద్వారా చూపించాలని ఆదేశించారు.స్టేషన్ ఆవరణను పరిశీలించి పలు సూచనలు చేశారు.కమ్యూనిటీ పోలిసింగ్ లో భాగంగా సీసీ కెమెరాల ఏర్పాటు చేయడం ద్వారా కలిగే ఉపయోగాలను స్థానికులు వివరించి స్వచ్ఛందంగా సీసీ కెమెరాలు పెట్టుకొనే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు.

ఐసిడిఎస్ సూపర్వైజర్ సునీత ఆధ్వర్యంలో "పోషణ పక్వాడ"

ఖమ్మం,మార్చి 25:(నేటినిజం ప్రతినిధి): ఖమ్మం నగరంలోని రమణ గుట్ట, రాపర్తి నగర్, ఎన్ఎస్పి క్యాంపు 2 అంగన్వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ ఏర్పాటుచేసిన పోషణ్ పక్వాడ భాగంగా కిషోర్ బాలికలకు సందర్భంగా ద్వారకా నగర్ సెక్టర్ సూపర్వైజర్ సునీత మాట్లాడుతూ.. చిరుధాన్యాలు, రాగులు, సజ్జలు, జొన్నలు, కొర్రలు, శరీరంలో కొర్రలు వీటితో వచ్చ పోషకాలు శరీర అభివృద్ధికి అవసరమైన పోషకాలు ఇవి శరీరానికి శక్తినిస్తాయి, శరీర అభివృద్ధికి కీలక పాత్ర వహిస్తాయి పేర్కొన్నారు.నేటి రోజుల్లో రక్తహీనత బారిన పడే కిషోర్ బాలికలు యుక్త వయసు సంఖ్య మరింత పెరుగుతోందని దానికి సరైన పోషకాలు అందకపోవడమే కారణమని తెలిపారు. ప్రతీఒక్కరూ సరైన పోషకాలు అందితేనే ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా వుంటాయన్నారు. అనంతరం జొన్న, రాగి, సజ్జ, లడ్డూలు అందజేశారు.శరీరంలో పోషక సమతుల్యతతో రోగనిరోధక శక్తి, ఆరోగ్యకరంగ ఉంటారని తెలిపారు.ఈనెల20 నుంచి ఏప్రిల్3వ తేదీ వరకు పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు పి. స్వరాజ్యం, నాగమణి, జ్యోతి, విజయలక్ష్మి, ఆయాలు సావిత్రి, రాజ్యం, వనమ్మ, ఉమా, తల్లులు గర్భిణీలుబాలింతలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రతిజ్ఞ చేశారు.

తెలంగాణకు జాతీయ అవార్డుల వెల్లువ : మంత్రి కొప్పుల

కరీంనగర్, మార్చి 25: తెలంగాణలోని గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలతో రాష్ట్రానికి జాతీయ అవార్డుల వెల్లువ కొనసాగుతుందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ వెల్లడించారు. శనివారం జిల్లా కలెక్టరేట్ లో దీన్ దయాళ్ ఉపాధ్యాయ సతత్ పంచాయతీ వికాస్ పురస్కారం క్రింద తొమ్మిది అంశాల్లో ఎంపికైన పంచాయతీలకు జిల్లా స్థాయి జాతీయ పంచాయతీ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పంచాయతీలకు అవార్డులను ప్రదానం చేశారు.

మంత్రి మాట్లాడుతూ అధికారులు, ప్రజా ప్రతినిధుల సమష్టి కృషి ఫలితంగా గ్రామాల అభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు. గ్రామీణ అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే ధ్యేయంగా సీఎం కేసీఆర్(అఓ ఐఅఖీ) ప్రారంభించిన పల్లె ప్రగతి వల్ల రాష్ట్రంలోని పల్లెల స్వరూపం పూర్తిగా మారిపోయిందని తెలిపారు.

మెడ్‌టెక్ జోన్‌ను సందర్శించిన వెస్ట్రన్ ఆస్ట్రేలియా బృందం

న్యూఢిల్లీ, మార్చి 25:గత కొద్ది రోజులుగా ఇండియాలో పర్యటిస్తోన్న వెస్ట్రన్ ఆస్ట్రేలియా ప్రభుత్వ బృందం ఆంధ్రప్రదేశ్‌లో మెడ్‌టెక్ జోన్‌ను శనివారం సందర్శించింది. జోన్‌లోని పలు సంస్థలను పరిశీలించిన ఈ బృందం పలు కంపెనీల ప్రతినిధులు, స్టార్టప్‌లతో సమావేశమైంది. మెడ్‌టెక్ జోన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్టెఫాన్ డాసన్ (ఎంఎల్‌సీ, మినిస్టర్ ఫర్ ఎమర్జెన్సీ సర్వీసెస్, ఇన్నోవేషన్ అండ్ డిజిటల్ ఎకనమీ, మెడికల్ రీసెర్చ్, వలెంటీరింగ్), ప్రొఫెసర్ పీటర్ క్లీంకెన్ ఏసీ (చీఫ్ సైంటిస్ట్? వెస్ట్రన్ ఆస్ట్రేలియా), నషిద్ చౌదరి (ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ట్రేడ్ కమిషనర్, వెస్ట్రన్ ఆస్ట్రేలియా ప్రభుత్వం, ఇండియాగల్ఫ్ రీజియన్), డాక్టర్ జితేంద్ర శర్మ (మేనేజింగ్ డైరెక్టర్, ఆంధ్రప్రదేశ్ మెడ్‌టెక్ జోన్) పాల్గొన్నారు.

ఈ సదస్సులో స్టెఫాన్ దాసన్ మాట్లాడుతూ? వెస్ట్రన్ ఆస్ట్రేలియా మంత్రిగా పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. వైద్య పరిశోధనలు, ఆవిష్కరణలు మనం ఆరోగ్యంగా జీవించేందుకు తోడ్పడుతున్నాయన్న ఆయన పరిశోధనలు, ఆవిష్కరణలకు ఇది అత్యంత కీలకమైన సమయమన్నారు. అత్యధిక వృద్ధి సామర్థ్యం కలిగిన స్టార్టప్స్‌కు సైతం మద్దతు అందించేందుకు పెర్త్ ల్యాండింగ్‌ప్యాడ్ కార్యక్రమం కూడా ప్రారంభించామంటూ సాంకేతిక రంగంలోని కంపెనీలు వెస్ట్రన్ ఆస్ట్రేలియాలో పెట్టుబడులు పెట్టి తమ వ్యాపారాలను వృద్ధి చేసుకోవచ్చన్నారు. ఆంధ్రప్రదేశ్ మెడ్ టెక్ జోన్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ జితేంద్ర శర్మ మాట్లాడుతూ.. వెస్ట్రన్ ఆస్ట్రేలియా ప్రతినిధులు ఇక్కడకు రావడం ఆనందంగా ఉందన్నారు. వెస్ట్రన్ ఆస్ట్రేలియా, ఇండియాకు ఎన్నో సారూప్యతలున్నాయన్న ఆయన జీ20లో భాగంగా వెస్ట్రన్ ఆస్ట్రేలియాతో మెడ్‌టెక్ జోన్ ఓ జీ2జీ ఒప్పందాన్ని కేవలం వెస్ట్రన్ ఆస్ట్రేలియా కోసం వైద్య సాంకేతికతల అభివృద్ధి కోసం చేసుకునే దిశగా ఆలోచన చేయాల్సిందిగా సూచించారు.

2023 -24 సీజన్‌కు సంబంధించి ముడి జూట్‌కు కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి)కు ఆమోదం

న్యూఢిల్లీ, మార్చి 25:గౌరవనీయులైన ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ.. 2023-24 సీజన్‌లో ముడి జూట్‌కు కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి)కి ఆమోదం తెలిపింది. వ్యవసాయ ఖర్చులు మరియు ధరల కమిషన్ (సిఏసిపి) సిఫార్సుల ఆధారంగా ఆమోదం పొందింది.

2023-24 సీజన్‌లో ముడి జూట్ ఎంఎస్‌పి (టిడి-3 మునుపటి టీడీ-5 గ్రేడ్‌కి సమానం) క్వింటాల్‌కు రూ.5050/-గా నిర్ణయించబడింది. ఇది మొత్తం భారతదేశ సగటు ఉత్పత్తి వ్యయం కంటే 63.20 శాతం రాబడిని నిర్ధారిస్తుంది. 2023-24 సీజన్ కోసం ప్రకటించిన ముడి జూట్ యొక్క ఎంఎస్‌పి 2018-19 బడ్జెట్‌లో ప్రభుత్వం ప్రకటించినట్లుగా, మొత్తం భారతదేశం వెయిటెడ్ సగటు ఉత్పత్తి వ్యయం కనీసం 1.5 రెట్లు ఎంఎస్‌పిని నిర్ణయించే సూత్రానికి అనుగుణంగా ఉంది.

ఇది లాభానికి సంబంధించిన మార్జిన్‌గా కనీసం 50 శాతం హామీ ఇస్తుంది. జనపనార ఉత్పత్తిదారులకు మెరుగైన ప్రతిఫలాన్ని అందించడానికి మరియు నాణ్యమైన జనపనార ఫైబర్‌ను ప్రోత్సహించడానికి ఇది ముఖ్యమైన మరియు ప్రగతిశీల దశలలో ఒకటి.

ప్రైస్ సపోర్టు కార్యకలాపాలను చేపట్టడానికి జ్యూట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (జేసిఐ) కేంద్ర ప్రభుత్వ నోడల్ ఏజెన్సీగా కొనసాగుతుంది మరియు అటువంటి కార్యకలాపాలలో ఏవైనా నష్టాలు ఉంటే కేంద్ర ప్రభుత్వం పూర్తిగా రీయింబర్స్ చేస్తుంది.

బ్రహ్మోత్సవాల్ల

పెద్ద దిక్కు కోల్పోయిన కుటుంబానికి డాక్టర్ గోలి మోహన్ ఆర్థికసాయం



రాజన్న సిరిసిల్ల, మార్చి 25: (నేటినిజం ప్రతినిధి): వేములవాడ నియోజకవర్గం చందుర్తి మండలం కట్ట లింగంపేట గ్రామంలో ఇటీవల మరణించిన గుడిపల్లి తిరుపతి కుటుంబాన్ని డాక్టర్ గోలి మోహన్ శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా తిరుపతి మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసి, కుటుంబసభ్యులను ఓదార్చారు. భార్య రజిత ఇద్దరు కుమారులు, కుమార్తెలు పెద్ద దిక్కును కోల్పోగా, రెక్క ఆడితే గాని డొక్కాడని ఆ కుటుంబపరిస్థితి చూసి చలించిన డాక్టర్ గోలి మోహన్ గుడిపల్లి రజితకు మనో ధైర్యాన్ని నింపి తన వంతు ఆర్థిక సహాయాన్ని అందించారు. నిరుపేద కుటుంబానికి చేయూత అందించిన గోలి మోహన్ కు గ్రామస్తులు అభినందనలు తెలిపారు. గ్రామంలో చదువుకున్న వారికి సహాయం అందించాలని కోరారు. అనంతరం డాక్టర్ గోలి మోహన్ మాట్లాడుతూ గుడిపల్లి రజిత కుటుంబానికి ఎల్లవేళలా సహాయం అందిస్తానని, పిల్లల భవిష్యత్ కి భరోసా ఇచ్చారు. రాబోయే రోజుల్లో ఈ కట్ట లింగంపేట గ్రామంలోని అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు.

ఈ గ్రామం చాలా వెనుకబడినదని, రాబోయే రోజుల్లో ఈ కట్ట లింగంపేట గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి జరిగేలా తోడ్పడుతానని హామీ ఇచ్చారు.

క్షయ నివారణ దినం పురస్కరించుకొని ఆశా వర్కర్లకు పురస్కారాలు

చౌటుప్పల్ మార్చ్ 25 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);క్షయ నివారణ దినం పురస్కరించుకొని పాల కుర్ల శివ్వయ్య గౌడ్ స్మారక ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్ని జాతీయ కార్యక్రమాలలో అంకితభావంతో పనిచేస్తున్న ఆరోగ్య సిబ్బంది ఆశ లకు ఎక్సెంట్ ఇన్ హెల్త్ ప్రోగ్రాం అవార్డులు బహుకరించారు చౌటుప్పల్ లోని ప్రో.ఆదెం నార్కెట్ మురళి సౌజన్యంతో 2022 23 ఆర్థిక సంవత్సరంలో అన్ని జాతి ఆరోగ్య కేంద్రాల లక్ష్యసాధనలో విశేష కృషి చేసిన ఆరోగ్య సిబ్బందికి ఎక్సెంట్ ఇన్ హెల్త్ ప్రోగ్రాం వలన అందజేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైద్యాధికారి డాక్టర్ సారా సుల్తానా పాల్గొన్నారు ఆమె మాట్లాడుతూ మంచిగా పని చేసిన వారిని సమాజం గుర్తిస్తుందని మిధున చెప్పిన వారిని స్వచ్ఛంద సంస్థలు గుర్తించి అభినందించడం గొప్ప విషయం అని అన్నారు ఫౌండేషన్ అధ్యక్షులు పాలకొల్లు మురళి మాట్లాడుతూ మా సంస్థ ద్వారా విద్యార్థులకు మనోవికాస పోటీలు నిర్వహించడం విద్యార్థులను భావితరాలుగా తీర్చిదిద్దే సదుద్దేశంతో కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య అధికారి బడుగు శ్రీరాములు ఏపీఎంఓ సిహెచ్ కిషోర్ కుమార్, సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్ అజయ్ కుమార్ ,పర్యవేక్షకులు బి పద్మ, ఏం చంద్రక,శ సీత, ధనలక్ష్మి, ఎం విజయ, సుధా నాగమణి ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

స్వయం కృషితో ముస్లిం యువత ముందడుగు వేయాలి..

– హీర ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ ముఫ్తి మహమ్మద్ ఖియాస్ మోహియుద్దీన్ పిలుపు..

–20 మంది ఉలేమా.. హుఫ్ఫాజ్ లకు కుట్టు మిషన్లు అందజేత...

కరీంనగర్, మార్చి 25: (నేటినిజం ప్రతినిధి): నేటి సమాజంలో ముస్లిం యువత స్వయం కృషితో హలాల్ ఉపాధి పొంది ముందడుగు వేసి ఆదర్శ వంతమైన సమాజ నిర్మాణానికి బాటలు వేయాలని హీర ఫౌండేషన్ కరీంనగర్ మేనేజింగ్ ట్రస్టీ ముఫ్తి మహమ్మద్ ఖియాస్ మోహియుద్దీన్ పిలుపునిచ్చారు.

నగరానికి చెందిన ఉన్నత స్థాయి స్వచ్ఛంద సేవా సంస్థ హీర ఫౌండేషన్ కరీంనగర్ మరోసారి ఉదారతను చాటుకుంది. మదర్సా అరబియా హిఫ్జుల్ ఖురాన్ రేకుర్తి లో హాఫీజే ఖురాన్ పూర్తిచేసి..మదర్సాలో చదువుతున్నప్పుడు కుట్టు మిషన్ శిక్షణ పూర్తి చేసుకొని, హీర ఫౌండేషన్ ద్వారా సర్టిఫికెట్లు పొందిన నగరానికి చెందిన 20 మంది ఉలేమా, హుఫ్ఫాజ్ ల స్థితి గతులు, వివరాలు సేకరించి వారికి శనివారం షేఖాన్ నగర్ రేకుర్తి మదర్సా అరబియా హిఫ్జుల్ ఖురాన్ లో ఒక్కొక్కరికి రూ. 10వేల రూపాయల విలువ గల కుట్టు మిషన్ అందజేశారు. ఈసందర్భంగా హీర ఫౌండేషన్ కరీంనగర్ మేనేజింగ్ ట్రస్టీ ముఫ్తి మహమ్మద్ ఖియాస్ మోహియుద్దీన్ మాట్లాడుతూ గతంలో చాలా మంది హాఫీజే ఖురాన్, ఆలీం కోర్సు పుర్తి చేసి.. పేదరికం లో మగ్గి..బ్రతుకు జీవనం వెళ్లదీయడం మస్జిద్ లలో ఇమామత్ చేస్తున్న ఉలేమా హుఫ్ఫాజ్ లకు, స్వయం ఉపాధి కోసం, వారి కుటుంబాలకు తోడ్పాటుగా ఉండటం కోసం హీర ఫౌండేషన్ వెన్నుదన్నుగా నిలిచిందన్నారు. కుట్టు మిషన్ పనితో నీడ పట్టుకు ఉండి జీవనోపాధి నిగడించవచ్చని, ఈ పనితో ఎలాంటి అనారోగ్యానికి గురి కాకుండా..బట్టలకు మార్కెట్లో ఎప్పటికీ డిమాండ్ ఉంటూనే ఉందని, తద్వారా స్వయం కృషితో ఉపాధి పొందవచ్చని, వారి కాళ్లపై నిలబడి మంచి జీవితం గడిపేయొచ్చనే సంకల్పంతో శిక్షణ తీసుకున్న 20 మంది పేద ఉలేమా, హుఫ్ఫాజ్ లను ఎంపిక చేసి ఈ మిషన్లు అందజేశామన్నారు. గతంలో శిక్షణ పూర్తి చేసుకొని సర్టిఫికెట్లు పొందిన 20 మంది నిరుపేద మహిళలకు మొదటి వ్8విడతగా రూ.7వేల విలువైన కుట్టు మిషన్లను తలా ఒకటి అందించామని, రెండవ విడతగా 20 మంది ఉలేమా హుఫ్ఫాజ్ లకు అందించామని, దాతల సహకారంతో మూడవ విడతగా రాబోయే రోజుల్లో మరిన్ని కుట్టు మిషన్లను అందించి, పేదల వారి జీవితాల్లో వెలుగులు నింపడానికి, తోడ్పాటు నందిస్తామని ముఫ్తి ఖియాస్ స్పష్టం చేశారు. మానవులు కష్టం చేసి బ్రతికే స్థాయిలో ఉన్నప్పుడు ఎవరి ముందు చేయి చాచి అడుక్కునే దుస్థితికి రావొద్దని..హలాల్ సొమ్మును మాత్రమే కష్టపడి సంపాదించాలని మహానీయ మహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహివ సల్లం సెలవిచ్చారని గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో హీర ఫౌండేషన్ అధ్యక్షుడు షేఖ్ అబూ బకర్ ఖాలీద్, హాఫిజ్ అహ్మద్ నియాజీ, హాఫీజ్ ఫరీదుద్దిన్, తదితరులు ఉన్నారు.

సమిష్టి కృషితోనే నాగయ్యపల్లి గ్రామానికి జాతీయ అవార్డు

–గ్రామ సర్పంచ్ తంపుల సుమన్



రాజన్న సిరిసిల్ల, మార్చి 25: (నేటినిజం ప్రతినిధి): ప్రజాప్రతినిధులు అధికారులు సమిష్టి కృషి చేయడం వల్లే వేములవాడ రూరల్ నాగయ్య పల్లె గ్రామానికి దీన్ దయాల్ ఉపాధ్యాయ సంపాద్ వికాస్ అవార్డులు రావడం జరిగిందని వేములవాడ రూరల్ మండలం నాగయ్య పల్లె గ్రామ సర్పంచ్ తంపుల సుమన్ పేర్కొన్నారు. శనివారం గ్రామపంచాయతీ కార్యాలయంలో నాగయ్య పల్లె గ్రామస్తులు, బిఆర్ఎస్ యూత్ నాయకులు ఏమ్ముండ్ల పరుశురాం ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో ఉత్తమ గ్రామ పంచాయతీ ఎంపికైన సందర్భంగా గ్రామ సర్పంచ్ సుమన్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సుమన్ మాట్లాడుతూ గ్రామపంచాయతీకి జాతీయ స్థాయిలో ఉత్తమ గ్రామ పంచాయతీ రావడం జరిగిందని, దీనికి ఎమ్మెల్యే రమేష్ బాబు, ప్రజాప్రతినిధులు అధికారులు ఎంతగానో కృషి చేశారన్నారు. ప్రతి గ్రామపంచాయతీ పోటీపడి అవార్డులను సాధించడం పట్ల వారి సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కోరే రాజు, మాసం విష్ణు, బండి కొండయ్య, గోపు సంజీవ్, సుర పరశురాములు, జంగం దేవరాజు, చంద్రమౌళి, జిందయ్య, మహేష్ శ్రీకాంత్, రజనీకాంత్ పాల్గొన్నారు.

గొర్రెల మందపై కుక్కల దాడి.. 18 గొర్రెలు మృతి

హైదరాబాద్, మార్చి 25:గొర్రెల మందపై కుక్కలు దాడి చేసిన ఘటన అబ్దుల్లాపూర్ మెట్ మండలంలో చోటుచేసుకుంది. ఈ దాడిలో సుమారు 18 గొర్రెలు మృతి చెందాయని బాధితుడు బీరప్ప తెలిపాడు. వివరాలు ఇలా ఉన్నాయి.. అబ్దుల్లాపూర్ మెట్ మండలం తారమత్ పేట్ గ్రామానికి చెందిన బీరప్ప తన తండ్రి ఆరోగ్యం బాగా లేనందున తమకున్న 120 గొర్రెలను ఇతనే చూసుకుంటున్నాడు. ఇదే క్రమంలో గొర్రెలను తన దొడ్డి పక్కనే ఉన్న మరో గొర్రెల కాపరికి చూడమని చెప్పి ఇంటికి వెళ్ళాడు. ఉదయాన్నే వచ్చి చూడగా 18 గొర్రెలు చనిపోయి కనపడ్డాయి. మరికొన్ని గాయాలతో ఉన్నాయి. ఈ విషయాన్ని గ్రామ ఎంపీటీసీ చేగూరి వెంకటేష్ యాదవ్ కు తెలపడంతో సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. అనంతరం అబ్దుల్లాపూర్ మెట్ పోలీసులకు సమాచారం అందించి గాయపడ్డ గొర్రెలకు చికిత్స నిమిత్తం డా.నరసింహారావుకు సమాచారం ఇచ్చి చికిత్స చేయించారు. బీరప్ప ప్రభుత్వం నుంచి సహకారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంపీటీసీ చేగురి వెంకటేష్ ను వేడుకున్నాడు. సంఘటన స్థలాన్ని పరిశీలించిన వారిలో ఉప సర్పంచ్ గోసిక నరసింహ, వార్డు సభ్యులు, గ్రామస్తులు ఉన్నారు.

యువత సేవా, సామాజిక కార్యక్రమాలలో భాగస్వాములు కావాలి-మారుపాక సర్పంచ్ చెన్నమనేని స్వయంప్రభ

రాజన్న సిరిసిల్ల, మార్చి 25: (నేటినిజం ప్రతినిధి): యువత సేవా భావాన్ని అలవరచుకొని, సామాజిక కార్యక్రమాలలో భాగస్వాములు కావాలని మారుపాక గ్రామ సర్పంచ్ చెన్నమనేని స్వయంప్రభ పేర్కొన్నారు. స్థానిక

ప్రభుత్వ డిగ్రీ కళాశాల సిరిసిల్ల ఎన్ఎస్ఎస్–2 (బాలికలు) ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ నన్నపనేని రమాదేవి ఆధ్వర్యంలో మారుపాక గ్రామంలో ప్రత్యేక శిబిరం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వడ్లూరి శ్రీనివాస్ అధ్యక్షతన జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మారుపాక గ్రామాన్ని ఎంపిక చేసుకొని ఎన్ఎస్ఎస్ శిబిరం నిర్వహించడం సంతోషకర మని అన్నారు. విద్యార్థులు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని, నైతిక విలువలు పాటించాలని ఆమె సూచించారు.

కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు తమ చదువుతో పాటుగా సామాజిక సేవ భృక్పథాన్ని అలవరచుకొని తమ వంతు సమాజసేవ చేయాలన్నారు.

కళాశాల ఎన్ఎస్ఎస్ పోగ్రాం అధికారిణి డాక్టర్ రమాదేవి మాట్లాడుతూ ఈ నెల 25 నుండి 31 వరకు ఎన్ఎన్ఎస్ శిబిరాన్ని నిర్వహించనున్నారని, విద్యార్థులు తమ సామాజిక సేవ కార్యక్రమాలతో గ్రామస్థుల అభిమానాన్ని చూరగొనాలని సూచించారు. గ్రామ సర్పంచ్ మిగతా పెద్దలు స్పందించి మాకు ఈ అవకాశం ఇవ్వడం వారి సేవా తత్పరతకు నిదర్శనంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ శ్రీనివాస్, వార్డు మెంబర్స్, వైస్ ప్రిన్సిపాల్, ఎన్ఎస్ఎస్ 1 పోగ్రాం అధికారి డాక్టర్ తిరుకోవెల శ్రీనివాస్, ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 అధికారిణి డాక్టర్ రమాదేవి, రవీందర్, రవి బాబు, కళాశాల అధ్యాపకులు డాక్టర్ మధు రాజేష్, డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ మల్లారెడ్డి, డాక్టర్ ఎం ప్రభాకర్, డాక్టర్ ఎన్ శ్రీనివాసులు, వై నారాయణ, కె మధుబాబు, ఎం దీపిక, డాక్టర్ ఆర్ అర్జున్, అధ్యాపకేతర సిబ్బంది, 100 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

అంత రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో సత్తా చాటిన కేరళ మోడల్ స్కూల్ విద్యార్థులు

– హర్షం వ్యక్తం చేసిన పాఠశాల యజమాన్యం, పలువురు పట్టణ ప్రజలు

రాజన్న సిరిసిల్ల, మార్చి 25: (నేటినిజం ప్రతినిధి): రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని ఉప్పుగడ్డ వీధిలోని కేరళ మోడల్ స్కూల్ పాఠశాలలో విద్యార్థులు ఇటీవల వేములవాడ లో జరిగిన అంత రాష్ట్ర స్థాయి ఓపెన్ టు ఆల్ కరాటే పోటీల్లో కరాటే లోని కటా, కుమితి విభాగాల లో అత్యంత ప్రతిభకనబరిచి పతకాలు కైవసం చేసుకున్నారని స్కూల్ కరిస్పాండెంట్ సతీమనోజ్ కుమార్ తెలిపారువీరిలో ఎస్ ఎస్ డి. రీ దా, కార్తీక్ బంగారు పతకాలు, ఆధ్య, మని దీక్షిత వెండి పతకాలు, సుచి ద్ర, లక్ష్మి వరప్రసాద్, ఎస్ డి. జియా రెహమాన్ ,కాంస్య పత కాలు సాధించిన నేపథ్యంలో కేరళ మోడల్ స్కూల్ పాఠశాల కరిస్పాండెంట్ సతీ మనోజ్ కుమార్ విద్యార్థులకు అభినందించి మెమొంటో అందజేసి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటుగా క్రీడల్లో కూడా రాణించాలని, క్రీడలు మానసిక ఉల్లాసానికి, ఆరో గ్యానికి దోహద పడుతాయని , మరిన్ని ప తకాలు సాధించి పాఠశాలకు వారి కుటుంబాలకు మంచి పేరు తీసుకోరా వాలని ఆకాంక్షించారు. ఉత్తమ శిక్షణ ఇస్తున్న కరాటే మాస్టర్ అబ్దుల్ మన్నాన్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కరాటే క్రీడలు ప్రతి ఒక్క విద్యార్థి నేర్చు కోవాలని ఆ విధంగా విద్యార్థుల ను తల్లి దండ్రులు ప్రోత్సహించాలని అన్నారు.

పద్మశ్రీ పి.టి.ఉష ఫ్లాగ్ ఆఫ్ చేసి లిటిల్ మిలీనియం కిడ్స్ మారథాన్‌ను ప్రారంభిస్తారు – బాలల వేధింపులకు వ్యతిరేకంగా చేసే ఉద్యమం

హైదరాబాద్, మార్చి 25: భారతదేశంలోని ప్రముఖ ప్రీస్కూల్ చైన్‌లలో ఒకటైన లిటిల్ మిలీనియం తన మెగా ఇనిషియేటివ్ "రన్ ఎగైనెస్ట్ చైల్డ్ అబ్యూజ్"ని ప్రారంభిస్తూ, గచ్చిబౌలి స్టేడియం, గచ్చిబౌలి, హైదరాబాద్ లో ఈ సంబంధిత కారణం కోసం 2–10 సంవత్సరాల వయస్సు గల పిల్లలను ఆహ్వానించడం ద్వారా రేపు హైదరాబాద్‌లో కిడ్స్ మారథాన్‌ను నిర్వహించనుంది. ఈ రన్‌కు వెటరన్ అథ్లెట్ పద్మ శ్రీ పి టి ఉష పూర్తి మద్దతును అందిస్తారు, వారు ఈ కార్యక్రమానికి మద్దతుగా మరియు పిల్లలతో కలిసి పరిగెత్తడానికి ఈ కార్యక్రమానికి హాజరవుతారు.

సామాజిక స్పృహ కలిగిన సంస్థగా ఉండటం మరియు బాల్యాన్ని శక్తివంతం చేయడం మరియు మెరుగుపరచడం అనే దాని ప్రధాన ఫిలాసఫీ ద్వారా దీనికి మద్దతునిస్తుంది, భారతదేశంలోని ప్రముఖ ప్రీస్కూల్ చైన్‌లలో ఒకటైన లిటిల్ మిలీనియం కిడ్స్ మారథాన్ నిర్వహిస్తుంది, పిల్లల వేధింపులకు వ్యతిరేకంగా మరియు పిల్లల ఆరోగ్యకరమైన అభివృద్ధిని ప్రోత్సహించడంలో భాగంగా ప్రీస్కూల్ పిల్లలు తక్కువ దూరం నడుస్తారు. గతంలో, 2–10 సంవత్సరాల వయస్సు గల సుమారు 1500 మంది పిల్లలు మారథాన్‌లో పరుగెత్తారు. భారతదేశం అంతటా ఇప్పటివరకు దాదాపు 60,000 మంది పిల్లలు మరియు తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో చేరారని అంచనా.

ఈ సందర్భంగా మాట్లాడుతూ, మిస్టర్ ఆనంద్ ఆర్, వైస్ ప్రెసిడెంట్, లిటిల్ మిలీనియం ఎడ్యుకేషన్ ప్రైవేట్ లిమిటెడ్, ఇలా అన్నారు,

శ్రీరామున్నే మభ్యపెట్టిన ఘనత కేసిఆర్

– తెలంగాణ బిడ్డలను అసత్యలతో భ్రష్టు పెట్టిస్తున్న సీఎం

–ఎనిమిదిన్నరేళ్ళు గడిచినా భద్రాచల పుణ్యక్షేత్రం హుండీలో రూ.100 వేసిన పాపాన పోలేదు.

–దళితబంధు పథకాన్ని ప్రతి నియోజకవర్గంలో 100 మందికి ఇచ్చి చేతులు దులుపుకున్నారు.

– ఇప్పుడు గిరిజన బంధు ఇస్తానన్ని మాయమాటలు

–నీళ్ళు, నిధులు, నియమాకాలన్ని కల్వకుంట్ల కుటుంబానికే

–టీఎస్ పీఎస్సీ పేపర్ లీకేజీలో అధికార పార్టీ హస్తం

–బాధిత నిరుద్యోగులకు లక్ష రూపాయలు ఇవ్వాలి

– భద్రాచలం ఆత్మీయ సమ్మేళనంలో కేసిఆర్ పై నిప్పులు చెరిగిన మాజీ ఎంపీ పొంగులేటి

భద్రాచలం, మార్చి 25 (నేటినిజం ప్రతినిధి) :మైకు తీసుకుంటే ప్రజలను మభ్య పెట్టడంలో ఈ ముఖ్యమంత్రి దిట్ట... మాటలకే పరిమితం తప్ప... చేతలు అనేవి ఈ సీఎంలో లేవు. తెలంగాణ బిడ్డలను అసత్యలతో భ్రష్టు పట్టిస్తున్నారనేది నగ్న సత్యం. భద్రాచల పుణ్యక్షేత్రానికి వంద కోట్ల రూపాయల నిధులు ఇస్తానన్న మాట అటు ఉంచితే గడిచిన ఎనిమిదిన్నరేళ్ళలో వంద రూపాయలు కూడా హుండీలో వేసిన పాపాన పోలేదు. జెండా ఏదైనా ఎజెండా మాత్రం రాబోయే ఎన్నికల్లో సీఎం కేసిఆర్ ను గద్దె దించటమే తమ ఎజెండా అంటూ తెలంగాణ ప్రభుత్వంపై ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి భద్రాచలం ఆత్మీయ సమ్మేళనంలో నిప్పులు చెరిగారు.ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో శనివారం జరిగిన సమ్మేళనానికి మాజీ ఎంపీ పొంగులేటి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఆరు దశాబ్దాలుగా పోరాడి సంపాదించుకున్న రాష్ట్రం ఇప్పుడు సీఎం కేసిఆర్ వల్ల దగా పడుతుందని ఆవేదన వ్యక్తం చేసారు. భద్రాచల నియోజకవర్గానికి వరద ముప్పు సమయంలో వేయికోట్ల రూపాయలు నిధులు ఇస్తానని ప్రకటించి ఎనిమిది నెలలు గడుస్తున్నా ఇంతవరకు రూపాయి ఇచ్చిన పాపాన పోలేదని విమర్శించారు. టీఎస్పీఎస్ఈ పేపర్ లీకేజీలో తెలంగాణ ప్రభుత్వ అధికారుల, ప్రజాప్రతినిధుల పాత్ర ఉందని ఆరోపించారు. ఈ తప్పిదానికి ప్రభుత్వమే నైతిక బాధ్యత వహిస్తూ పరీక్ష రాసిన ప్రతి నిరుద్యోగికి లక్ష రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నీళ్ళు, నిధులు, నియమాకా లన్ని కల్వకుంట్ల కుటుంబానికే చెందుతున్నాయి తప్పా అర్హులు అయిన ఏ ఒక్కరికి న్యాయం చేకూరలేదన్నారు.నియమాకాలకోసం పోరాడి సంపాదించుకున్న ప్రత్యేక రాష్ట్రంలో ఇప్పుడు ఉద్యోగాలు లేక యువత దగా పడుతుందని ఆరోపించారు.

రాష్ట్రాన్ని ఉద్ధరించలేని ఈ సీఎం దేశాన్ని ఉద్ధరిస్తాడట... అంటు ఎద్దేవా చేశారు. ఏళ్ళు గడుస్తున్న పోడు భూముల రైతుల సమస్యలకు పరిష్కారం చూపలేదని విమర్శించారు.ఒక్క పోడు భూమి పట్టాదారునికి కూడా పట్టా ఇచ్చిన దాఖలా లేదన్నారు. టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీ వ్యవహారం సిట్ కి కాకుండా సిబిఐ లేదా సిట్టింగ్ జడ్జీచే దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేశారు.

అతి త్వరలోనే తన జెండా ఎజెండాను ప్రకటిస్తానని జెండా ఏదైనా బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ముచ్చటగా మూడోసారి అధికారంలోకి రానివ్వకుండా ఇంటికి సాగనంపడమే తమ లక్ష్యం అని పేర్కొన్నారు. భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా డాక్టర్ తెల్లం వెంకట్రావ్ బరిలో ఉంటారని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో మీ నియోజకవర్గ ప్రజలందరి దీవెనలతో గెలిచి అసెంబ్లీలో అడుగుపెట్టడం ఖాయం అంటూ పొంగులేటి తన ప్రసంగాన్ని ముగించారు.

సిద్దాపూర్ రిజర్వాయర్ పనులను పరిశీలించిన స్పీకర్, కలెక్టర్

నిజామాబాద్, మార్చి 25 : నిజామాబాద్ జిల్లా వర్ని మండలం సిద్దాపూర్ వద్ద సుమారు రూ.120 కోట్ల అంచనా వ్యయంతో చేపడుతున్న రిజర్వాయర్, కాలువల నిర్మాణ పనులను శనివారం రాష్ట్ర శాసన సభ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతులు పరిశీలిం చారు. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న బాన్సువాడ నియోజకవర్గం పరిధిలో కొనసాగుతున్న పనులు కావడంతో స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి తన ప్రత్యేక టాప్ లెస్ వాహనంలో కలెక్టర్ తో కలిసి రిజర్వాయర్ పనులను క్షేత్ర స్థాయిలో సందర్శన చేశారు.

దట్టమైన అటవీ ప్రాంతంలో గుట్టల మధ్యన నిర్మాణమవుతున్న సిద్దాపూర్ రిజర్వాయర్ తో చేకూరే ప్రయోజనాలపై , దీని ఆవశ్యకతను స్పీకర్ పోచారం కలెక్టర్ కు తెలిపారు. ఎలాంటి సాగునీటి వసతి లేని తండాలు, అంతకుముందు సంబంధిత అధికారులతో రిజర్వాయర్ పనుల ప్రగతిపై స్పీకర్, కలెక్టర్ రిజర్వాయర్ నిర్మాణ ప్రదేశంలోనే సమీక్ష జరిపారు. పనులను వేగవంతంగా చేపడుతూ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులకు స్పీకర్ దిశానిర్దేశం చేశారు. వీరి వెంట అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, డీ ఎఫ్ ఓ వికాస్ మీనా, బోధన్ ఆర్డీఓ రాజేశ్వర్, ఆర్ అండ్ బీ ఎస్.ఈ రాజేశ్వర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు ఉన్నారు.

అక్రమంగా నిల్వవుంచిన ఇసుక దంపులు పట్టివేత

రాజన్న సిరిసిల్ల, మార్చి 25: (నేటినిజం ప్రతినిధి): వేములవాడ పరిధిలోని జయవరం వద్ద అక్రమంగా నిల్వ ఉంచిన 50 ట్రాక్టర్ ట్రిప్పుల ఇసుక దంపులను స్వాధీన చేసుకొని, సీజ్ చేసినట్లు పట్టణ సీఐ వెంకటేష్ తెలిపారు. ఈ సందర్భంగా సీఐ వెంకటేష్ మాట్లాడుతూ ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, ఇసుక రవాణాకు ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా గాని సంబంధం ఉన్న వ్యక్తులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇసుక అక్రమ రవాణా, అక్రమ నిల్వలకు పాల్పడే వారిపై కేసులు నమోదు చేయడంతో పాటుగా వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఇసుక అక్రమ రవాణా, అక్రమ నిల్వకి సంబంధించి ఎలాంటి సమాచారం ఉన్నా వెంటనే మెసేజ్ యువర్ ఎస్పీ వాట్సప్ నెంబర్.6303922572 డైరెక్ట్ గా సమాచారం అందించవచ్చని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడుతాయని సీఐ వెంకటేష్ పేర్కొన్నారు

Printed, Published and own ed by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telang ana. Published at SRT-74,Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana.
'Editor: B. Devadas. **RNI No.52865/93.**
E-mail :netinijam93@gmail.com.